

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18 | సంచిక : 151 | Vol : 18 | Issue : 151

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, మంగళవారం 11 ఆగస్టు 2026
Warangal, Tuesday 11 August 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts



WANTED

పీపుల్స్‌డైరీ

దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సెంటర్లు

◆ హనుమకొండ ◆ కరీంనగర్ ◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం ◆ జనగామ ◆ మహబూబాబాద్ ◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్

Cell : 9493019044
9618509859



www.epaper.peoplesdairynews.com

www.peoplesdairynews.com






మరో నాలుగైదేళ్లలో కోట్లాది ఉద్యోగాలకు దారి...

- తయారీ రంగంతో పాటు ఛార్జింగ్, సాఫ్ట్‌వేర్‌లోనూ అవకాశాలు
- భారత్‌లో విస్తరిస్తున్న ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం
- అమ్మకాల్లో 83 శాతం వార్షిక వృద్ధి
- ఇంజనీరింగ్ సంబంధిత నిరుద్యోగుల్లో రేకెత్తుతున్న ఆశలు

# ఈవీలతో ఉపాధి విప్లవం

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాల పెరుగుదలతో పాటు దేశంలో మొత్తం ఈవీ ఎకోసిస్టమ్ కూడా విస్తరిస్తోంది. ఈవీ రంగం ద్వారా 2030 నాటికి భారత్‌లో 3 కోట్ల నుంచి 4 కోట్ల వరకు ఉద్యోగాలు ఏర్పడే అవకాశం ఉందని Adecco India అంచనా వేసింది. ఈ ఉద్యోగాల్లో ఎక్కువ భాగం నేరుగా కార్ల తయారీ పరిశ్రమలోనే ఉండకపోవడం ప్రత్యేకత. బ్యాటరీ తయారీ, ఛార్జింగ్ మౌలిక వసతులు, ఫ్లీట్ ఆపరేషన్స్, సాఫ్ట్‌వేర్, వాహన సర్వీసింగ్, బ్యాటరీ రీసైక్లింగ్ వంటి విభాగాల్లో భారీగా ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. ఈవీ రంగంలో నియామకాలు ఏటా 15-20 శాతం చొప్పున పెరిగే అవకాశం ఉందని అంచనా. ప్రత్యేక నైపుణ్యాలు అవసరమయ్యే ఉద్యోగాలకు డిమాండ్ సుమారు 35 శాతం పెరగవచ్చని నివేదిక పేర్కొంది.

ఈవీ రంగంలో ఏర్పడే మొత్తం ఉద్యోగాల్లో కేవలం 10-15 శాతం మాత్రమే ప్రత్యక్ష ఉద్యోగాలు కావచ్చని అంచనా. మిగిలిన 85-90 శాతం ఉద్యోగాలు పరోక్షంగా ఏర్పడే అవకాశముంది. తయారీ రంగం (మిగతా 2లో...)



# చిన్ని గుండెకు పెద్ద భరోసా

- నిమ్స్‌లో పిల్లలకు ఉచిత గుండె ఆపరేషన్లు..
- లండన్ వైద్యుల సహకారంతో సర్జరీలు
- ఈనెల 13 నుంచి ప్రారంభం...
- పేద కుటుంబాలకు పెద్ద ఊరట

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్**

గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు నిమ్స్ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహించనున్నారు. ఆగస్టు 13 నుంచి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాహుల్ దేవరాజ్ తెలిపారు. నిమ్స్ కార్డియో థొరాసిక్ సర్జరీ విభాగం హెచ్‌ఓడీ ప్రొఫెసర్ అమరేశ్వర్ నేతృత్వంలో శస్త్రచికిత్సలు జరగనున్నాయి. లండన్‌కు చెందిన వైద్యులు, పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ రమణ తన్నషనేని, సాంకేతిక నిపుణుల బృందం సహకారంతో ఈ శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు నిమ్స్ డైరెక్టర్ వెల్లడించారు. గుండె లోపాలు, పుట్టుకతో వచ్చే గుండె సంబంధిత సమస్యలు తదితర వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులను వైద్యులు (మిగతా 2లో...)

# క్రేజ్ నుంచి క్రైసిస్‌కు





- నాటి డైనమిక్స్... నేడు డైలామా
- స్మితా సబర్వాల్.. ఆమ్రపాలిలకు ఎందుకీ గడ్డుకాలం
- ప్రభుత్వాలు మారితే అంతేనా?
- ఆ ఇద్దరికి కీలక పోస్టులు కష్టమే!
- స్టార్ ఆఫీసర్లకు గత వైభవం వచ్చేనా...
- అప్పుడు, ఇప్పుడు చర్చనీయాంశంగా ఆ ఐఏఎస్‌లు..

2లో



# మార్మోగుతున్న గర్జన

అడవికి పెరుగుతున్న అసలైన వారసత్వం

- ఒకప్పుడు అంతరించే స్థితి...
- ప్రస్తుతం గణనీయంగా పెరిగిన సింహాల సంఖ్య
- పకడ్బందీ ప్రణాళికల ఫలితం...
- జంతు ప్రేమికుల ఆనందం...

**పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ :** ఒకప్పుడు అంతరించిపోయే దశకు చేరుకున్న ఆసియా సింహాలు.. ఇప్పుడు భారత అటవీ ప్రాంతాల్లో స్వేచ్ఛగా విహరిస్తూ గర్జిస్తున్నాయి. ప్రపంచ సింహాల దినోత్సవం వేళ మన దేశం గర్వపడేలా ఒక తీపి కబురు అందింది. గుజరాత్ పరిధిలోని గిర్ అభయారణ్యంలో సింహాల సంఖ్య గణనీయంగా పెరిగి, పర్యావరణ పరిరక్షణలో భారత్ సాధించిన సరికొత్త విజయానికి నిదర్శనంగా నిలిచింది. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి ఎక్స్ వేదికగా వెల్లడించిన వివరాల ప్రకారం.. మన దేశంలో ఆసియా సింహాల సంఖ్య ఏటికేడు పుంజుకుంటోంది. 2015 లెక్కల ప్రకారం దేశంలో కేవలం 523 సింహాలు మాత్రమే ఉండగా, (మిగతా 2లో...)

# వృద్ధులే టార్గెట్




రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు...

19 నెలల్లో రూ.102 కోట్లు మోసం?

ట్రేడింగ్, డిజిటల్ అరెస్ట్ మోసాలే ఎక్కువ

వివరాలు : 2వ పేజీలో...

# డెంగ్యూ అనుకోవద్దు




- పెరుగుతున్న లెప్టోస్పిరోసిస్ కేసులు
- కలుషిత నీటితో ఇన్ఫెక్షన్ ముప్పు
- వర్షాకాలంలోనే అధికంగా వ్యాప్తి....
- సరైన చికిత్స లేకుంటే ప్రాణాలకు ముప్పు

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణలో వర్షాకాలంలో వ్యాప్తి చెందే లెప్టోస్పిరోసిస్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. గత మూడేళ్లలో ఈ బ్యాక్టీరియా వ్యాధి కేసుల పెరుగుదలలో తెలంగాణ దేశంలోనే అత్యధిక శాతం వృద్ధిని నమోదు చేసింది. 2023లో రాష్ట్రంలో కేవలం రెండు కేసులు మాత్రమే నమోదవగా.. 2025 నాటికి ఆ సంఖ్య 249కి చేరింది. అంటే దాదాపు 125 రెట్లు పెరిగింది. ఈ ఏడాది జూన్ నాటికే 101 కేసులు నమోదవడంతో వర్షాకాలంలో వ్యాధి వ్యాప్తి కొనసాగుతున్నట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

2025లో దేశంలో అత్యధిక లెప్టోస్పిరోసిస్ కేసులు కేరళలో 4,001 నమోదయ్యాయి. తమిళనాడులో 2,862, కర్ణాటకలో 2,302, మహారాష్ట్రలో 2,184 కేసులు నమోదయ్యాయి. కేసుల సంఖ్య పరంగా తెలంగాణ ఈ రాష్ట్రాల కంటే తక్కువగా ఉన్నప్పటికీ.. మూడేళ్ల వ్యవధిలో (మిగతా 2లో...)

పీపుల్స్‌డైరీ
వరంగల్
మంగళవారం, 11 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 151


# ఈవీలతో ఉపాధి విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం ఈవీ నియామకాల డిమాండ్‌లో సుమారు 50–55 శాతం వాటాతో అతిపెద్ద ఉపాధి కల్పించే రంగంగా కొనసాగవచ్చు. అదే సమయంలో బ్యాటరీ తయారీ, ఈవీ ఛార్జింగ్ మౌలిక వసతులు, బ్యాటరీ రీసైక్లింగ్ వంటి రంగాలు వేగంగా అభివృద్ధి చెందనున్నాయి. ఒక ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు ఇన్‌స్టాలేషన్, నిర్వహణ నిపుణులు అవసరం. పెరుగుతున్న ఈవీ ఫ్లీట్లకు ఆపరేటర్లు, మేనేజర్లు, సర్వీస్ టెక్నీషియన్లు అవసరమవుతారు. వాహనాల పనితీరును పర్యవేక్షించడానికి సాఫ్ట్‌వేర్, టెలిమాటిక్స్ నిపుణుల అవసరం కూడా పెరుగుతుంది. సాంప్రదాయ పెట్రోల్, డీజిల్ వాహనాల తయారీతో పోలిస్తే ఈవీ రంగంలో బ్యాటరీలు, పవర్ ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్, ఛార్జింగ్ టెక్నాలజీ, కనెక్టెడ్ మొబిలిటీ వంటి కొత్త నైపుణ్యాలు అవసరం. ప్రత్యేక ఈవీ నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులు సంప్రదాయ అంతర్గత దహన ఇంజిన్ వాహనాల రంగంలోని ఉద్యోగులతో పోలిస్తే 45 శాతం వరకు అధిక వేతనాలు పొందే అవకాశం ఉందని Adecco India పేర్కొంది.

భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) మార్కెట్ వేగంగా విస్తరిస్తోంది. జూలై 2026లో దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ కార్ల రిటైల్ అమ్మకాలు 32,928 యూనిట్లకు చేరాయి. గతేడాది జూలైలో నమోదైన 17,981 యూనిట్లతో పోలిస్తే ఇది 83.13 శాతం వార్షిక వృద్ధి. ఒక జూలై నెలలో నమోదైన అత్యధిక ఈవీ కార్ల అమ్మకాలు ఇవే కావడం విశేషం. వరుసగా రెండో నెలలోనూ ఎలక్ట్రిక్ కార్ల విక్రయాలు 30,000 యూనిట్ల మార్కును దాటాయి. అయితే జూన్ 2026లో నమోదైన 33,524 యూనిట్ల రికార్డు అమ్మకాలతో పోలిస్తే జూలైలో విక్రయాలు 1.78 శాతం స్వల్పంగా తగ్గాయి. అయినప్పటికీ, పెరుగుతున్న ఈవీ డిమాండ్‌కు తాజా గణాంకాలు బలమైన సంకేతంగా నిలుస్తున్నాయి..

# డెంగ్యూ అనుకోవద్దు..

(మొదటి పేజీ తరువాయి)

పెరిగిన కేసుల శాతం మాత్రం దేశంలోనే అత్యధికంగా ఉంది. ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లోనూ కేసులు పెరిగాయి.

లెప్టోస్పిరోసిస్ ప్రధానంగా ఎలుకల మూత్రంతో కలుషితమైన నీరు లేదా మట్టితో మనుషులకు వ్యాపిస్తుంది. భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు కలుషిత నీటితో ఇన్ఫెక్షన్ ముప్పు ఎక్కువవుతుంది. హైదరాబాద్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో నెలకు సగటున 10 నుంచి 15 వరకు లెప్టోస్పిరోసిస్ కేసులు కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఇటీవల 27 ఏళ్ల వ్యక్తి తీవ్ర జ్వరం, ఒళ్లునొప్పి, కిడ్నీ పనితీరు క్షీణించడంతో ఆసుపత్రిలో చేరాడు. తొలుత డెంగీ, వైరల్ ఇన్ఫెక్షన్‌గా భావించి చికిత్స చేసినా పరిస్థితి మెరుగుపడలేదు. వరద నీటితో సంబంధం ఉన్నట్లు తెలియడంతో వైద్యులు లెప్టోస్పిరోసిస్‌ను అనుమానించి పరీక్షలు నిర్వహించారు. వ్యాధి నిర్ధారణ కావడంతో యాంటీబయాటిక్స్, కిడ్నీకి సహాయక చికిత్స అందించగా కోలుకున్నట్లు యశోద ఆసుపత్రి ఇన్ఫెక్షియస్ డిసీజ్ నిపుణుడు తెలిపారు.

**డెంగీగా పొరబడొద్దు.. లక్షణాలు ఇవే..**

లెప్టోస్పిరోసిస్ ప్రారంభ లక్షణాలు వైరల్ జ్వరాన్ని పోలి ఉంటాయి. అధిక జ్వరం, తీవ్రమైన కండరాల నొప్పి, తలనొప్పి, వాంతులు, కళ్లు ఎర్రగా మారటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అందువల్ల డెంగీ, మలేరియా, టైఫాయిడ్ లేదా సాధారణ వైరల్ ఫీవర్‌గా పొరబడే అవకాశం ఉంది. పచ్చ కామెర్లు, కిడ్నీ పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపిస్తే లెప్టోస్పిరోసిస్‌పై అనుమానం పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

అర్బన్ ఫ్లడింగ్, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, ఎలుకల సంఖ్య పెరగడం, పారిశుద్ధ్య లోపాలు, కలుషిత నీటితో ఎక్కువగా సంబంధం కలిగి ఉండటం కేసుల పెరుగుదలకు కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. వ్యాధి తీవ్రంగా మారితే కిడ్నీలు, కాలేయంతో పాటు ఊపిరితిత్తులు, ఇతర అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని చెబుతున్నారు. సకాలంలో వ్యాధిని గుర్తించి యాంటీబయాటిక్ చికిత్స ప్రారంభిస్తే తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

# వృద్ధులే టార్గెట్...!

- రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు...
- 19 నెలల్లో రూ.102 కోట్ల మోసం?
- ట్రేడింగ్, డిజిటల్ అరెస్ట్ మోసాలే ఎక్కువ

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని భారీగా డబ్బులు కొల్లగొడుతున్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత 19 నెలల్లో 60 ఏళ్లు పైబడిన వృద్ధులు సైబర్ మోసాల బారిన పడి ఏకంగా రూ.102 కోట్లు నష్టపోయారు. ట్రేడింగ్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలే ఇందులో అత్యధికంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కాలంలో సీనియర్ సిటిజన్ల ఫిర్యాదుల ఆధారంగా మొత్తం 403 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయి. ట్రేడింగ్ మోసాల్లో సీనియర్ సిటిజన్లు భారీగా కోల్పోయారు. 113 కేసుల్లో బాధితులు సుమారు రూ.55 కోట్లు నష్టపోయినట్లు పోలీసులు తెలిపారు. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో నేరగాళ్లు బాధితులను సంప్రదించి ఫారెక్స్, స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో భారీ లాభాలు వస్తాయని నమ్మిస్తున్నారు. ఇందుకోసం నకిలీ ట్రేడింగ్ యాప్‌లను ఉపయోగిస్తున్నారు.

మొదట చిన్న మొత్తాల్లో లాభాలు వచ్చినట్లు చూపిస్తూ బాధితుల్లో నమ్మకం కలిగిస్తున్నారు. ఆ తర్వాత నకిలీ యాప్‌లో భారీ లాభాలు వచ్చినట్లు డ్యాష్‌బోర్డులో చూపించి, డబ్బు ఉపసంహరించుకోవాలంటే ప్రాసెసింగ్ ఫీజు, ట్యాక్స్, విత్‌డ్రాయల్ చార్జీలు చెల్లించాలని కోరుతున్నారు. బాధితులు మరింత డబ్బు చెల్లించిన తర్వాత నిందితులు అదృశ్యమవుతున్నారు. డిజిటల్ అరెస్ట్ మోసాలు కూడా సీనియర్ సిటిజన్లను తీవ్రంగా నష్టపోయేలా చేస్తున్నాయి. 69 కేసుల్లో బాధితులు రూ.31 కోట్లు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. పోలీసు అధికారులు, సీబీఐ, కస్టమ్స్, న్యాయస్థానాల పేర్లను ఉపయోగించి బాధితులను భయపెట్టి వీడియో కాల్స్‌లో విచారిస్తున్నట్లు నటిస్తున్నారు. అనంతరం కేసు నుంచి బయటపడేందుకు డబ్బు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారు.

2025తో పోలిస్తే సైబర్ మోసాల కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టినట్లు పోలీసులు తెలిపారు. 2025లో సీనియర్ సిటిజన్ల నుంచి 285 కేసులు నమోదై మొత్తం రూ.71 కోట్ల నష్టం జరిగింది. నెలకు సగటున 24 కేసులు నమోదయ్యాయి. 2026 జులై వరకు 118 కేసులు నమోదవగా.. బాధితులు రూ.30 కోట్లు నష్టపోయారు. నెలవారీ కేసుల సగటు 17కు తగ్గింది. అయితే మోసానికి గురైన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం ద్వారా డబ్బును కాపాడుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. సీనియర్ సిటిజన్లు ఎప్పటికప్పుడు కొత్త తరహా సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు. అత్యాశ చూపించే పెట్టుబడి ఆఫర్లు, వాట్సాప్ సందేశాలు, తెలియని యాప్‌లు, వీడియో కాల్స్ ద్వారా వచ్చే బెదిరింపుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# క్రేజ్ నుంచి క్రైసిస్‌కు..

- నాటి డైనమిక్స్... నేడు డైలామా
- స్మితా సబర్వాల్.. ఆమ్రపాలిలకు ఎందుకీ గడ్డుకాలం
- ప్రభుత్వాలు మారితే అంతేనా...?
- ఆ ఇద్దరికి కీలక పోస్టులు కరువేనా
- స్టార్ ఆఫీసర్లకు గత వైభవం వచ్చేనా...
- అప్పుడు, ఇప్పుడు చర్చనీయాంశంగా ఆ ఐఏఎస్‌లు..

**పీపుల్స్‌డైరీ–స్టేట్‌బ్యూరో :** తెలుగు రాష్ట్రాల పరిపాలనా చరిత్రలో ఎంతోమంది ఐఏఎస్ అధికారులు వచ్చారు.. వెళ్లారు. కానీ కొందరు అధికారులు మాత్రం తమ పనితీరు, నిర్ణయాత్మక శైలి, ప్రజలతో మమేకమయ్యే విధానం, సోషల్ మీడియాలో ఉండే ప్రత్యేక గుర్తింపుతో సాధారణ బ్యూరోక్రాట్లకు భిన్నమైన ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారు. అలాంటి వారిలో స్మితా సబర్వాల్, ఆమ్రపాలి కాటా పేర్లు ప్రత్యేకంగా వినిపిస్తాయి. ఒకప్పుడు కీలక పదవుల్లో చురుగ్గా వ్యవహరించిన ఈ ఇద్దరు అధికారులు ఇప్పుడు హవా తగ్గి పరిపాలనా వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

కీలక పోస్టులు ఎందుకు దూరమయ్యాయి? ప్రాధాన్యత ఎందుకు తగ్గింది? ప్రభుత్వాల మార్పుతో పరిస్థితులు ఎందుకు మారాయి? ఇలాంటి ప్రశ్నలే ప్రస్తుతం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి.

స్మితా సబర్వాల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర పరిపాలనలో తనదైన ముద్ర వేసుకున్నారు. ముఖ్యంగా కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సీఎంవోలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ప్రభుత్వ పరిపాలనలో ముఖ్యమైన పాత్ర పోషించారు. జిల్లాల పర్యటనలు, అధికారిక కార్యక్రమాలు, ప్రజలతో నేరుగా మమేకమయ్యే కార్యక్రమాలతో ఆమెకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది.

మరోవైపు ఆమ్రపాలి కాటా కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా తెలంగాణలో పనిచేసిన సమయంలో తనదైన శైలితో ప్రజల దృష్టిని ఆకర్షించారు. యువ, చురుకైన అధికారిణిగా ఆమెకు ప్రత్యేక ఇమేజ్ ఏర్పడింది. ముఖ్యంగా వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో ఆమె పరిపాలనా శైలి, ప్రజా కార్యక్రమాల్లో చురుకుదనం, సోషల్ మీడియాలో కనిపించిన తీరు విస్తృతంగా చర్చకు వచ్చింది.

ఇద్దరూ తమదైన పనితీరుతో ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ.. కాలం మారింది. ప్రభుత్వాలు మారాయి. పరిపాలనా ప్రాధాన్యతలు మారాయి. దీంతో వారి కెరీర్ కూడా కొత్త మలుపు తిరిగింది.





**విభజన తర్వాత ఆమ్రపాలికి మారిన దారి**

రాష్ట్ర విభజన సమయంలో ఆమ్రపాలి కాటాను ఏపీ క్యాడర్‌కు కేటాయించారు. అయితే తెలంగాణలోనే కొనసాగాలనే ఉద్దేశంతో ఆమె న్యాయపోరాటం కూడా చేశారు. కానీ ఆ ప్రయత్నం ఫలించకపోవడంతో చివరకు ఏపీ క్యాడర్‌లోనే కొనసాగాల్సి వచ్చింది. ఏపీకి వెళ్లిన తర్వాత పర్యాటక శాఖలో వైస్ చైర్మన్, ఎండీగా బాధ్యతలు చేపట్టారు. అయితే అక్కడి పరిస్థితులు తనకు అనుకూలంగా లేవనే భావనతో ఆమె కొంతకాలంగా సెలవులో ఉన్నట్లు అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది. ఒకప్పుడు తెలంగాణలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆమ్రపాలి.. ఇప్పుడు ఏపీ పరిపాలనలో పెద్దగా కనిపించకపోవడం సహజంగానే చర్చకు కారణమైంది.

**స్మితా సబర్వాల్ పరిస్థితి కూడా మారిపోయింది**

స్మితా సబర్వాల్ పరిస్థితి కూడా దాదాపు ఇలాంటి మలుపే తీసుకుంది. కేసీఆర్ ప్రభుత్వంలో సీఎంవోలో అత్యంత కీలక అధికారుల్లో ఒకరిగా ఆమెకు గుర్తింపు ఉండేది. ప్రభుత్వ కార్యక్రమాల అమలులోనూ, పరిపాలనా నిర్ణయాల్లోనూ ఆమె పాత్రపై అప్పట్లో విస్తృతంగా చర్చ జరిగేది. అయితే తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్మితా సబర్వాల్‌కు గతంలో ఉన్నంత ప్రాధాన్యత కనిపించలేదు.

ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం సహా కొన్ని వివాదాలు కూడా ఆమెను వార్తల్లోకి తీసుకొచ్చాయి. సోషల్ మీడియా పోస్టులు, పోలీసుల నోటీసులు, బదిలీ వంటి పరిణామాలు కూడా అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. తర్వాత ఆమె సుదీర్ఘ సెలవులో వెళ్లడం కూడా రాజకీయ, అధికార వర్గాల్లో అనేక ఊహాగానాలకు దారితీసింది.

**ఇప్పుడు ఫైనాన్స్ కమిషన్‌లో..**

ప్రస్తుతం స్మితా సబర్వాల్ ఆర్థిక సంఘంలో మెంబర్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ.. ఒకప్పుడు కనిపించినంత యాక్టివ్ రోల్‌లో ఆమె కనిపించడం లేదన్న అభిప్రాయం అధికార వర్గాల్లో ఉంది.

ఇదే సమయంలో ఆమ్రపాలి కాటా కూడా ఏపీ పర్యాటక శాఖకు దూరంగా ఉండటం, సెలవులో కొనసాగడం చర్చనీయాంశమవుతోంది. దీంతో ఇద్దరి కెరీర్‌ను ఒకే కోణంలో చూస్తున్న వారు కూడా ఉన్నారు. అయితే వాస్తవానికి ఇద్దరి పరిస్థితులు, క్యాడర్ అంశాలు, ప్రభుత్వ పరిపాలనా అవసరాలు వేర్వేరు. అందువల్ల ఇద్దరినీ ఒకే కారణంతో పక్కన పెట్టారని చెప్పడం కంటే.. ప్రభుత్వాల మార్పు, పరిపాలనా అవసరాలు, అధికారుల పోస్టింగ్‌లలో సహజంగా వచ్చే మార్పులను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

**'సిస్టమ్‌తో ఇమడటమే కీలకమా?'**

బ్యూరోక్రసీలో ఒక అధికారి ఎంత సమర్థుడైనా.. పనిచేస్తున్న ప్రభుత్వ విధానాలు, ప్రాధాన్యతలు, పరిపాలనా అవసరాలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం మారినప్పుడు అధికారుల పోస్టింగులు, శాఖలు, బాధ్యతల్లో మార్పులు రావడం సాధారణమే. అయితే ప్రజల్లో భారీ ఇమేజ్ సంపాదించిన అధికారులు ప్రభుత్వ మార్పుల తర్వాత కీలక బాధ్యతలకు దూరమైతే మాత్రం చర్చ ఎక్కువగా జరుగుతుంది. స్మితా సబర్వాల్, ఆమ్రపాలి కాటా విషయంలోనూ ఇప్పుడు ఇదే జరుగుతోంది.

ఒకప్పుడు కీలక నిర్ణయాల కేంద్రంలో కనిపించిన అధికారులు.. ఇప్పుడు ఎందుకు అంతగా కనిపించడం లేదు? అన్న ప్రశ్నకు సమాధానం ఒక్కటే కాదని పరిపాలనా వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వ ప్రాధాన్యతలు, అధికారుల వ్యక్తిగత నిర్ణయాలు, క్యాడర్ కేటాయింపులు, శాఖల అవసరాలు, పోస్టింగ్‌ల విధానం.. ఇలా అనేక అంశాలు అధికారుల కెరీర్‌పై ప్రభావం చూపుతాయి.

# అన్నపై తమ్ముడి కత్తి వేటు!

- గొర్లవీడులో రాజకీయ చిచ్చు.. అన్నదమ్ముల మధ్య ఘర్షణ!
- కాంగ్రెస్–బీఆర్ఎస్ విభేదాలతో రగిలిన వివాదం?
- రమేశ్‌పై తిరుపతి కత్తితో దాడి చేసినట్లు సమాచారం
- తీవ్ర రక్తస్రావంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు
- గ్రామంలో ఉద్రిక్తత.. రంగంలోకి దిగిన పోలీసులు
- ఘటనపై వివరాలు సేకరిస్తున్న పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం





**పీపుల్స్ డైరీ, భూపాలపల్లి :** అన్నదమ్ముల మధ్య రాజకీయ విభేదాలు ఘర్షణకు దారితీసి.. చివరకు కత్తి దాడికి కారణమైన ఘటన భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో సోమవారం చోటుచేసుకున్నట్లు సమాచారం. గ్రామానికి చెందిన నలిమెల రమేశ్‌పై ఆయన తమ్ముడు నలిమెల తిరుపతి కత్తితో దాడి చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో రమేశ్‌కు తీవ్ర గాయాలై రక్తస్రావం కావడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు హుటాహుటిన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. స్థానికుల సమాచారం ప్రకారం.. రమేశ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తిగా, తిరుపతి బీఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. కొంతకాలంగా రాజకీయ అంశాలపై అన్నదమ్ముల మధ్య విభేదాలు ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సోమవారం ఇరువురి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తిరుపతి కత్తితో రమేశ్ పై దాడి చేసినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. కత్తి దాడిలో రమేశ్ కు గాయాలు కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనతో గొర్లవీడు గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తూ దర్యాప్తు చేపట్టారు. దాడికి అసలు కారణాలు, ఘటనకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# మార్మోగుతున్న గర్జన

(మొదటి పేజీ తరువాయి)

2025 నాటికి ఆ సంఖ్య ఏకంగా 891కి చేరింది. దశాబ్ద కాలంలోనే ఈ స్థాయిలో జనాభా పెరగడం పట్ల అటవీ అధికారులు, జంతు ప్రేమికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రక్షణ చర్యలు, క్షేత్రస్థాయి సిబ్బంది పగలు రాత్రి పడ్డ కష్టమే ఈ ఫలితానికి ప్రధాన కారణం.

2020లో ప్రారంభించిన ప్రత్యేక ప్రాజెక్టు ద్వారా సింహాల సంరక్షణ సరికొత్త మలుపు తిరిగింది. ఒకప్పుడు 30 వేల చదరపు కిలోమీటర్ల మేరకే పరిమితమైన వీటి ఆవాస ప్రాంతం, ఇప్పుడు దాదాపు 35 వేల చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. అభివృద్ధి సంక్షేమాలు, ప్రకృతి సంరక్షణ ఒకదానికొకటి అడ్డుకావని, రెండింటినీ సమన్వయం చేస్తూ ముందుకు వెళ్లవచ్చని ఈ గణాంకాలు నిరూపిస్తున్నాయి.

సాంకేతికతతో కూడిన పర్యవేక్షణ అడవుల్లో జంతువుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ, వ్యాధుల నుంచి రక్షణకు ఆధునిక వైద్యాన్ని అందించడం, సాంకేతిక పరిజ్ఞానంతో వాటి కదలికలను కనిపెట్టడం వంటి చర్యలు సింహాల ఆయుష్షును పెంచాయి. ప్రధానంగా గిర్ అడవుల సరిహద్దుల్లో నివసించే స్థానిక ప్రజలను ఈ సంరక్షణ ప్రక్రియలో భాగస్వాములను చేయడం వల్ల వేట పూర్తిగా అదుపులోకి వచ్చి, సింహాలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడింది. గిర్ అడవుల్లో వినిపిస్తున్న ఈ గర్జన రాబోయే తరాలకు కూడా ఇలాగే వినిపిస్తుందని, వన్యప్రాణుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని పర్యావరణ శాఖ స్పష్టం చేసింది.



# చిన్ని గుండెకు పెద్ద భరోసా...

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షించి, శస్త్రచికిత్స అవసరమున్న వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నారు.

చిన్నారులకు ఉచిత గుండె శస్త్రచికిత్సలు అందించే కార్యక్రమాన్ని నిమ్స్‌లో గత ఐదేళ్లుగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే కుటుంబాలకు ఈ కార్యక్రమం ద్వారా పెద్ద ఊరట లభించనుంది. సాధారణంగా చిన్నారుల గుండె శస్త్రచికిత్సలకు భారీగా ఖర్చవుతుండటంతో అర్హత ఉన్న కుటుంబాలకు ఈ ఉచిత వైద్య సేవలు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయి. ఈసారి కూడా అవసరాన్ని బట్టి చిన్నారులకు ప్రాధాన్యత కేటాయించి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. వాక్–ఇన్ విధానంలో వచ్చే చిన్నారులను పరిశీలించి, అవసరమైన వైద్య పరీక్షలు, స్కానింగ్, ఇతర నిర్ధారణ ప్రక్రియలు పూర్తి చేసిన అనంతరం శస్త్రచికిత్స అవసరమున్నవారిని ఎంపిక చేస్తారు.

చిన్నారుల తల్లిదండ్రులు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య నిమ్స్ ఆసుపత్రిలోని సీటీ సర్జరీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. చిన్నారులకు గతంలో నిర్వహించిన వైద్య పరీక్షలు, స్కానింగ్, చికిత్సలకు సంబంధించిన పాత రిపోర్టులు అందుబాటులో ఉంటే తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. దీనివల్ల



వైద్యులు గత వైద్య చరిత్రను పరిశీలించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడానికి వీలవుతుంది. డాక్టర్ల పరిశీలన అనంతరం శస్త్రచికిత్స అవసరం, అత్యవసరం, చిన్నారి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించనున్నారు. పేద కుటుంబాలకు చెందిన గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిమ్స్ అధికారులు సూచించారు.

# అవార్డు గ్రహీత సమతను సన్మానించిన కురుమలు

**వరంగల్ ఆగస్టు 10 (పీపుల్స్‌డైరీ) :** వరంగల్ నగరంలోని కరీమాబాద్ బీరన్న స్వామి దేవస్థానంలో ఇటీవల జరిగిన చేనేత దినోత్సవ సందర్భంగా ఉరుసు ప్రాంతానికి చెందిన కంచ సమత రాష్ట్ర స్థాయి కళాకారుల అవార్డు పొందారు. ఈ సందర్భంగా బీరన్న స్వామి దేవస్థానంలో సోమవారం కమిటీ సభ్యులు సమతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోరే నాగరాజు, ఉపాధ్యక్షులు గొట్టే సదానందం, కురుమకుల పెద్ద దయ్యాల కృష్ణ, సహాయ కార్యదర్శి వాసూరి శ్రీనివాస్, సలహాదారులు మండల కొమురెల్లి, బండారి రాజేశ్వర్, కోరే కుమార స్వామి (డిపో), కంకల మల్లేశం, కార్యవర్గ సభ్యులు కంచ తిరుపతి, గొట్టే మల్లేశం, కంచ మెట్టయ్య పాల్గొన్నారు. వరంగల్ జిల్లా కురుమ నాయకులు నరిగే శ్రీనివాస్ హాజరై రాష్ట్ర స్థాయి కళాకారుల అవార్డు గ్రహీత కంచ సమతను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ముందుందు అంతర్జాతీయ అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.



సంపుటి : 18, సంచిక : 151

# కార్పొరేట్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ గురుకులాలు

- ప్రజా ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్దపీట
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఎల్కతుర్తి ఆగస్టు 10 (పీపుల్స్ డైరి ) :** ప్రజాప్రభుత్వం రెండున్నర సంవత్సరాల క్రితం మీ అందరి దీవెనలతో ఏర్పడిన తర్వాత గౌరవం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో విద్య,వైద్యానికి పెద్దపీట వేశారని తెలిపారు. సోమవారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదవాళ్ళ పిల్లలు కూడా మంచి చదువులు చదివించాలని పేదవాళ్ల పిల్లలు కూడా ప్రైవేటు కార్పొరేటర్ స్కూళ్లకే కాలేజీలకే దీటుగా ప్రభుత్వ స్కూల్లో కూడా నలపాలని ఈ ప్రభుత్వం విద్య మీద కొన్ని వేలాది కోట్ల రూపాయల ఖర్చు పెట్టదని అన్నారు. 4.25 కోట్లు రూపాయల వ్యయం తో ఎల్కతుర్తి లోని కస్తూర్బా గాంధీ పాఠశాల,జూనియర్ కళాశాల ను ఏర్పాటు చేశారు. ప్రజా ప్రభుత్వం లో 40 శాతం డైట్ చార్జీలుపెంచి పేదింటి ఆడపిల్లలు చదువుకునే వారికి కాస్మోటిక్ చార్జీలు పెంచిన ప్రభుత్వం అన్నారు. ఆనాటి ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించినప్పుడు ఆ పరిపాలనలో పేదవాళ్ల పిల్లలకి గొప్పలుగా ఆశ్రమ పాఠశాల ఓపెన్ చేశామని చెప్పారు ఆశ్రమ పాఠశాల ఓపెన్ చేసిన ప్రదేశాలు మూత పడ్డ రైస్ మిల్లు మూతపడ్డ కోళ్ల ఫారాల్లో నడిపినట్లు తెలిపారు. ఈనాటి ఈ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలు ఇచ్చి సుమారు 3500 మంది పిల్లలకి ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్ లో అద్భుతమైన భవనాలు నిర్వహిస్తున్నాం అన్నారు. ప్రతి నియోజక వర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూలు కూడా ఏర్పాటు తో పాటు సకల వసతులు పిల్లలకే డ్రెస్సులు,పుస్తకాలు స్కూల్లో కాలేజీలో ఓపెన్ అయిన నెల రోజుల లోపు క్వాలిటీ ఉన్న మెటీరియల్తో ఇచ్చే కార్యక్రమానికి కూడా ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అని తెలిపారు. ఇది మీరే ఎన్నుకున్న ప్రభుత్వం ఇక్కడ చిన్నారి బాలికలు మీకు తెలియని కాదు మీ తల్లిదండ్రులు ఎంత కష్టపడి వాళ్ళు పడే కష్టాన్ని మీరు చూస్తున్నారు వారిలాగా మీరు భవిష్యత్తులో కష్టపడద్దు అన్నారు. తహసిల్దార్ కార్యాలయానికి శంకుస్థాపన సోమవారం మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి తహసిల్దార్ కార్యాలయానికి 3. 25 కోట్ల వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించానున్న భవనానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వం డివిజన్లో మండలాలు ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలకు కావలసిన పవనాలు మౌలిక సదు-పాయాలు ఏర్పాటు చేయలేదని అన్నారు మండల ప్రజల కోరిక మేరకు గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఎల్కతుర్తికి మండల ఎమ్మార్వో కార్యాలయ భవనాన్ని మంజూరి చేయించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ వాజ్పాయ్ అదనపు కలెక్టర్ ఎన్ రవి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి ఎమ్మార్వో ప్రసాద్ రావు సర్పంచ్ లావణ్య ఎంఈఓ సత్యనారాయణ ప్రిన్సిపాల్ అనిత మండల పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ నాయకులు ఇంద్రసేనారెడ్డి డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో రాధా రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ప్రమాణ స్వీకార మహోత్సవం

- ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా షేక్ షరీఫ్ పాషా (షరీఫ్ రంగా)



**సింగరేణి (కారేపల్లి) ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ):** హైదరాబాద్‌లో నిర్వహించిన ఆంధ్ర--తెలంగాణ రాధా రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన షేక్ షరీఫ్ పాషా (షరీఫ్ రంగా) పాల్గొన్నారు.రాధా రంగా మిత్ర మండలి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా షేక్ షరీఫ్ పాషా (షరీఫ్ రంగా) నియమితులైన సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లపాలెం బుజ్జి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వంగవీటి కుటుంబ వారసుడు, వంగవీటి శాంతన్ కుమార్ తనయుడు వంగవీటి జూనియర్ మోహన రంగా షరీఫ్ రంగాను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా షరీఫ్ రంగా మాట్లాడుతూ తనను ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లపాలెం బుజ్జితో పాటు ట్రస్ట్ సభ్యులందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతకు అన్ని విధాలుగా న్యాయం చేస్తానని, ట్రస్ట్ నియమ నిబంధనలను పాటిస్తూ కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ట్రస్ట్ సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే ప్రధాన లక్ష్యంగా ట్రస్ట్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని షరీఫ్ రంగా పేర్కొన్నారు.

# మంత్రుల ప్రోగ్రాంలో భూ పట్టా కోసం రైతు వినూత్న నిరసన

**కార్యక్రమంలో ఉద్రిక్తత**



**ఎల్కతుర్తి ఆగస్టు 10 :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సోమవారం నూతన తహసీల్దార్ కార్యాలయం భూమి పూజ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాల శంకుస్థాపన కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మండలంలోని సూరారం గ్రామానికి చెందిన ఈసంపల్లి స్వామి తన భూ పట్టా సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్యక్రమ ప్రాంగణంలో నేలపై పడుకుని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈసంపల్లి స్వామి తెలిపిన వివరాల ప్రకారం, తన తండ్రి ఈసంపల్లి ఐలయ్య స్వతంత్ర సమరయోధుడిగా గుర్తింపు పొందిన సమయంలో ప్రభుత్వం 10 ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు. తండ్రి మరణానంతరం ఆ భూమిని తన పేరు మీద పట్టా అమలు చేయాలని ఏడాది కాలంగా ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా డబ్బులు ఇస్తేనే పట్టా అమలు చేస్తానని ఎల్కతుర్తి తహసీల్దార్ చెప్పినట్టుగా బహిరంగంగా ఆరోపిస్తూ తనకు న్యాయం చేయాలని ఇద్దరు మంత్రులను కోరారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో మంత్రుల సమక్షంలో నిరసన చేయవలసి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామి నిరసనతో కార్యక్రమ ప్రాంగణంలో కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది . అక్కడున్న పోలీసులు రెవెన్యూ అధికారులు ఆయనను శాంతింపజేసి స్థానిక ప్రాథమిక వైద్యశాలకు తరలించారు. తహసిల్దార్ వివరణ సూరారం గ్రామానికి చెందిన ఇసంపెల్లి స్వామి అను వ్యక్తి తన తండ్రి పేరిట ఉన్న పది ఎకరాల భూమిని తనకు విరాసత్ ద్వారా పట్టా చేయాలని కోరాడు స్వామి 10 ఎకరాలలో నుండి 8 ఎకరాల భూమిని ఇతరులకు అమ్ముకున్నట్టు తెలిసినది అట్టి భూమిని తన పేరట పట్టా చేయడం కుదరదని పలుమార్లు చెప్పడం జరిగిందని అన్నారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని చెప్పారు.

# అంబేద్కర్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వర్ధినేని రవీందర్‌రావుకు ఘన సన్మానం

- పేద విద్యార్థులకు విద్య, ఉపాధి కోసం ఆర్థిక సహాయం అభినందనీయం
- పర్యావరణ పరిరక్షణకు రవీందర్‌రావు చేస్తున్న సేవలు ప్రశంసనీయం
- సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆకాంక్ష



**హుజూరాబాద్, ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ):** పర్యావరణ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మున్సిపల్ కౌన్సిలర్ వర్ధినేని రవీందర్‌రావును అంబేద్కర్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహాసేన, బీసీ ఆజాద్ ఫెడరేషన్, ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్, చేనేత సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల ఓదెలు మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన 'పే బ్యాక్ టు ది సొసైటీ' సిద్ధాంతాన్ని స్ఫూర్తిగా తీసుకుని రవీందర్‌రావు పేదవర్గాలకు చెందిన పలువురు విద్యార్థుల విద్య, ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందించడం అభినందనీయ మన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతకు ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. పేదవర్గాల పిల్లల భవిష్యత్తు కోసం ఆయన చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహాసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి సమ్మయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు రామగిరి అంకూస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వంతడుపుల బాబు, బీసీ ఆజాద్ ఫెడరేషన్ నాయకుడు చిలుకమూరి శ్రీనివాస్, పద్మశాలి సంఘం నాయకుడు సంజు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ల శేఖర్, బీసీ సంక్షేమ సంఘం మహిళా జనరల్ సెక్రటరీ దేవసాని ప్రియదర్శిని, ఆర్టీఐ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లూరు రాజేందర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రుద్రారపు రామచంద్రం, శ్రీనివాస్, వసంత్, తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు తునికి సమ్మయ్య, చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షురాలు బింగి రాణి, సృజన, చల్లూరు నిరోషా, షాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన వెంకటస్వామి



**హుజురాబాద్, ఆగస్టు 10, పీపుల్స్ డైరీ:** ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చేలా, విద్యార్థుల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేసిన రుద్రారపు వెంకటస్వామి తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని పలువురు వక్తలు కొనియాడారు. 24 ఏళ్ల సుదీర్ఘ పదవీకాలంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని విశేష కన్వెన్షన్ హాల్‌లో ఉద్యోగ విరమణ పొందిన రుద్రారపు వెంకటస్వామి సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యారంగానికి వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థులను కేవలం పాఠ్యాంశాలకే పరిమితం చేయకుండా వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమేనని, సమాజం పట్ల బాధ్యతకు కాదని ఆయన సేవలు చాటిచెప్పాయని కొనియాడారు. అనంతరం వెంకటస్వామి దంపతులను ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అతిథులు, బంధువులు, మిత్రులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హుజురాబాద్ ఎంఈవో విడపు శ్రీనివాస్, డీటీఎఫ్ నాయకులు వేల్పుల రత్నం, సొల్లుబాబు, భిక్షపతి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కాంగ్రెస్ జెండా గద్దె ఆవిష్కరణ

**జెండా ఆవిష్కరణతో కాంగ్రెస్ శ్రేణుల ఆనందోత్సవం-జెండా ఎగరవేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**కమలాపూర్ ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె ప్రారంభోత్సవం, కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ డిసిసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హనుమకొండ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కూడా చైర్మన్ డిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాం రెడ్డి, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు, హాజరు అయిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివచ్చి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నభూతో నా భవిష్యత్తు అనే రీతిలో విజయవంతం చేసి ప్రతిపక్షాలు కూడా ఆశ్చర్య పడేలా చేసి కమలాపూర్ కాంగ్రెస్ ప్రతిష్టను పతాక స్థాయికి తీసుకెళ్లడంలో మాతోపాటు మీ అందరి కృషి పట్టుదల త్యాగం తోడ్పాటు కచ్చితంగా ఉంది అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదని మా విశ్వాసం అందుకే ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు నాయకులకు అందరికీ పేరుపేరునా డాక్టర్ మౌటం కుమారస్వామి ధన్యవాదాలు తెలియజేశారు.

# కనపర్తి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా అల్లంపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**వీణవంక ఆగస్టు 10( పీపుల్స్ డైరీ) :** మండలంలోని కనపర్తి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి గ్రామ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మెజార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా అల్లంపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉపాఅధ్యక్షులుగా పులి మధునయ్య, పంజాల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శిగా అనుమండ్ల గోపాల్ రెడ్డి, కార్యదర్శిగా పర్లపల్లి వెంకటస్వామి, కోశాధికారిగా ఎల్కపల్లి ప్రశాంత్ లు ఏకగ్రీవ ఎన్నిక కావడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా ముంజ ప్రవీణ్, రామంచ పూర్ణ చందర్, మడ్డి తిరుపతి, ముత్యాల హుస్సేన్, అల్లంపు రెడ్డి సమ్మి రెడ్డి లు ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, పర్లపల్లి రమేష్, డైరెక్టర్, శ్రీపతి రెడ్డి పల్లెర్ల కిరణ్,పత్తి సమ్మిరెడ్డి,బోళ్ళ సదానందం,కొమురె రెడ్డి వార్డు సభ్యులు నాయకులు తదితరులు పాలుగోన్నారు

# కారేపల్లిలో కదం తొక్కిన కార్మికులు



**సింగరేణి (కారేపల్లి)) ఆగస్టు 10: (పీపుల్స్ డైరీ):** కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన జైల్‌భరో కార్యక్రమం కారేపల్లిలో విజయవంతమైంది. సీపీఐ(ఎం), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో, మానవహారం చేపట్టారు. దీంతో కొద్దిసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కారేపల్లి ఎస్సై బైరు గోపీ ఆధ్వర్యంలో పోలీసులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావును అదుపులోకి తీసుకుని పోలీసు వాహనంలో స్టేషన్‌కు తరలిస్తుండగా కార్మికులు వాహనానికి అడ్డుపడ్డారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కే. నరేంద్ర మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదలు, కార్మికులు, రైతులపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పేదలకు పని కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, ప్రజలకు నిత్యావసర వస్తువులు అందించే ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు 35 కిలోల బియ్యం అందించే ఏఏవై కార్డుదారులకు బియ్యం కోత విధించడం అన్యాయమన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం ద్వారా కార్పొరేట్ సంస్థలకు కార్మికుల శ్రమను దోచుకునే అవకాశం కల్పిస్తున్నారని ఆరోపించారు. 12 గంటల పని విధానాన్ని తీసుకురావద్దని, పని భారం తగ్గించి కనీస వేతన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, విద్యుత్ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విధానాలతో చిన్న, సన్నకారు రైతుల పరిస్థితి మరింత ప్రశ్నార్థకంగా మారుతుందని వారు అన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత జైల్‌భరో కార్యక్రమం ద్వారా స్పష్టంగా వ్యక్తమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కేశగాని ఉపేందర్, యనమనగండ్ల రవి, పాసిని నాగేశ్వరరావు, ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు సురభాక ధనమ్మ, కొండబోయిన ఉమావతి, సీఐటీయూ నాయకులు ముక్క సీతారాములు, అజ్మీర శోభన్, సోమందుల నాగమణి, ఎల్లబోయిన రాధ, గుర్రం వెంకటేశ్వర్లు, కేలోత్ రవి, శనగ రాంబాబు, ఆదెర్ల వినయ్, రేగళ్ల మంగయ్య, కరపటి సీతారాములు, కొండల్‌రావు, ఇస్మాయిల్, కళ్యాణి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వంశీ విజయ్ వంజరికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**వంశీ విజయ్ కు జన్మదిన శుభాకాంక్షలు వెలువ**



**మేడ్చల్ ఆగస్టు 10(పీపుల్స్ డైరీ):-** బీజేపీ మేడ్చల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి వంశీ విజయ్ వంజరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జగన్ గౌడ్ వంశీ విజయ్ వంజరిని శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వంశీ విజయ్ వంజరికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బీజేపీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎల్లంపేట్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మేడ్చల్ జీఎస్ ప్రేమదాస్, ఎల్లంపేట్ జీఎస్ మహేశ్, శ్రీనివాస్ గౌడ్, రాఘవ రెడ్డి, వంశీ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, నాగేష్, యాదగిరి, బిక్షపతి, విష్ణు రెడ్డి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వంశీ విజయ్ వంజరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షల మధ్య వంశీ విజయ్ వంజరి జన్మదిన వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి.

# వైస్ చైర్మన్ రజిత--దేవేందర్ రెడ్డి దంపతులకు ఘన సత్కారం!

**జన్మదిన వేడుకల్లో బీజేపీ శ్రేణుల సందడి.. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు**



**మేడ్చల్ ఆగస్టు 10( పీపుల్స్ డైరీ);-** ఎల్లంపేట్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్, బీజేపీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షురాలు రజిత దేవేందర్ రెడ్డి దంపతుల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా హాజరై దంపతులను శాలువాతో సత్కరించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జగన్ గౌడ్ రజిత--దేవేందర్ రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతూ ఎల్లంపేట్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

**ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలి :** ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రజిత--దేవేందర్ రెడ్డి దంపతులు ప్రజలతో మమేకమై పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. వారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, విజయాలు కలగాలని బీజేపీ నాయకులు కోరారు. జన్మదిన వేడుకల సందర్భంగా బీజేపీ శ్రేణులు దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు వెల్లువెత్తించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

**బీజేపీ నాయకుల హాజరు :**కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, రాఘవ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, వంశీ రెడ్డి, ఎల్లంపేట్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, జీఎస్ మహేశ్, మేడ్చల్ జీఎస్ ప్రేందాస్, బిక్షపతి, నాగేష్, యాదగిరి, విష్ణు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొని రజిత--దేవేందర్ రెడ్డి దంపతులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు దంపతుల భవిష్యత్ ప్రజాసేవా కార్యక్రమాలు విజయవంతం కావాలని, ప్రజల ఆశీస్సులతో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# శ్రీ శ్రీ శ్రీ గోవింద గిరి స్వామి దివ్య యోగాశ్రమంలో మహాన్యాస రుద్రాభిషేకం, మృత్యుంజయ హోమం



**నిజామాబాద్,ఎవేల్పూరు, ఆగస్టు,10(పీపుల్స్ డైరీ) :** జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధి వేల్పూర్ ా ంవెన్యూ శివారులో గల అవధూత బ్రహ్మ, కుండలిని జ్ఞాన యోగి, శ్రీశ్రీశ్రీ గోవింద గిరి స్వామి దివ్య యోగాశ్రమంలోని శివాలయంలో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సర ఆషాడ ద్వాదశి సోమవారం పరమేశ్వరుని జన్మ నక్షత్రం కలిసి రావడంతో ఆలయ అర్చకులు జన్మంచి ప్రవీణ్ కుమార్ పంతులు శివాలయ ంలోని శివలింగానికి మహాన్యాస రుద్రాభిషేకం, అన్న పూజ (అన్నాభిషేకం) శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహిం చారు. విశ్వకళ్యాణార్థమై ఆశ్రమ ప్రాంగణంలో మృత్యుంజయ హోమాన్ని సైతం అత్యంత వైభవంగా నిర్వహించారు. అభిషేకాల అనంతరం శివలింగాన్ని చూపరుల దృష్టిని ఆకర్షించే విధంగా అందంగా అలంకరించారు. ఆర్మూర్ పట్టణానికి చెందిన కొండ స్వరూప అశోక్ గౌడ్ దంపతులు, కుంట సువర్ణ, అబ్బగోని జగదీశ్వర్ గౌడ్, వేల్పూర్ కు చెందిన నోముల సులోచన గంగారెడ్డి దంపతులు, సాయిరాం బాల్రాజ్, గడ్డం మల్లేష్, కనికరం లక్ష్మి, రాధిక తదితరులు మహాన్యాస రుద్రాభిషేక మహోత్సవములో భాగస్వాములు అయ్యారు. వేల్పూర్ మండలంలోని మోతె గ్రామానికి చెందిన నరేష్ కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. హోమం, రుద్రాభిషేకం కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గోవింద గిరి స్వామి శిష్యులు, శివ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుంచి బీఎస్పీని బలోపేతం చేయాలి

- **హుజూరాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రశాంత్ గౌడ్**

**హుజూరాబాద్,ఆగస్టు 10 ( పీపుల్స్ డైరీ) :** బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) హుజూరాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నియోజకవర్గ అధ్యక్షుడు, జూపాక ఉపసర్పంచ్ గిన్నారపు మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ పల్లె ప్రశాంత్ గౌడ్ హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసేలా పార్టీ శ్రేణులను సిద్ధం చేయడంపై పలు కీలక అంశాలను చర్చించారు.

**సెక్టార్ కమిటీల ఏర్పాటు**

నియోజకవర్గంలోని ప్రతి సెక్టార్‌లో క్రియాశీలక కార్యకర్తలతో సెక్టార్ కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఆయా సెక్టార్లలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు స్థానిక నాయకులు కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

**రాజకీయ శిక్షణ తరగతులు**



బహుజన ఉద్యమ సిద్ధాంతాలు, పార్టీ విధానాలు, భారత రాజ్యాంగం, సామాజిక న్యాయం, రాజకీయ చైతన్యంపై కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని నిర్ణయించారు. శిక్షణ ద్వారా కార్యకర్తలను సిద్ధాంతపరంగా, రాజకీయంగా మరింత బలోపేతం చేయాలని నాయకులు సూచించారు.

**జెండా గద్దెల నిర్మాణం**

నియోజకవర్గంలోని గ్రామాలు, ముఖ్యమైన ప్రాంతాల్లో బీఎస్పీ జెండా గద్దెలను నిర్మించి పార్టీ ఉనికిని ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించారు. ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేసి బహుజన ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పల్లె ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ, పార్టీని కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే పనిచేసే రాజకీయ పార్టీగా కాకుండా, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలపై పోరాడే బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేస్తూ బహుజన సమాజాన్ని ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి, బహుజనుల హక్కులు, సామాజిక న్యాయం కోసం నిబద్ధతతో ఐక్యంగా పోరాటం చేయాలని నాయకులు కోరారు.

**పాల్గొన్న నాయకులు**

సమావేశంలో జోన్ ఇన్‌చార్జి దొడ్డే సమ్మయ్య, కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి దొడ్డే శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మంద సమ్మయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జీలు డా. అంబాల ప్రభాకర్, వేల్పుల మల్లేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కండె తిరుపతి, ప్రధాన కార్యదర్శి పేరిక శ్రీనివాస్, సీనియర్ నాయకులు, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి మారపెల్లి మొగిలయ్య, అచ్యుత్, అజయ్ గొడ్డలి తదితరులు పాల్గొన్నారు.

# అతి త్వరలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు:పొంగులేటి శ్రీనివాస్

- **కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్న లబ్ధిదారులు**
- **ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**
- **కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం పొంగులేటి శ్రీనివాస్**

**కమలాపూర్ ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ) :** కమలాపూర్ మండల కేంద్ర పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పుకోవచ్చు. గూడూరు గ్రామంలో 50,మరిపెల్లి గూడెం గ్రామంలో 50 ఈ గ్రామాలతో పాటు కమలాపూర్ మండలంలోని 302 ఇల్లు మొత్తం 402 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవంతో పాటు పంపిణీ కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే నాగిని రాజేందర్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల రామ్ రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 402 ఇండ్లను నిర్మించి మధ్యలోనే గాలికి వదిలేసారని అవి నిరుపయోగంగా ఉండి పోవడం వల్ల ఇల్లు లేని నిరుపేద ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని గత ప్రభుత్వంలో ఇళ్ల పంపిణీ చేస్తారని కోటి ఆశలతో ఎదురుచూసిన ఫలితం మాత్రం శూన్యమైంది. ఈ విషయమై నిరుపయోగంగా కమలాపూర్ మండలంలో 402 ఇల్లు ఉన్న ప్రజలకు అందని ద్రాక్షగా మిగిలిపోయాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ గొప్ప ఆలోచనతో రూపాయోగంగా మిగిలిపోయినా ఇళ్లను నిరుపేదలకు పంచాలని దృఢ సంకల్పంతో సంబంధిత మంత్రల తో మాట్లాడి నిర్మాణం చివరి దశలో మిగిలిపోయిన పనులను పూర్తి చేయడానికి శ్రీకారం చుట్టి నిరుపేదలైన ప్రజలకు అర్హులైన లబ్ధిదారులకు అందించాలని దృఢ సంకల్పంతో ఈ కార్యక్ర మాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రారం భోత్సవానికి సిద్ధం చేసి అన్ని పార్టీల నాయకులను పార్టీలకు అతీతంగా ఆహ్వానించి సమన్వయ పరిచి అంగరంగ వైభవంగా గూడూరు గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లతో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంగళ హారతులు ఇచ్చి శాలువాతో సత్కరించి ఆనంద భాష్పాలతో కృతజ్ఞతలు వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ వాజ్ పాయ్, ఎంపీడీవో గుండె బాబు, ఎమ్మార్వో సురేష్, సంబంధిత అధికారులు అన్ని గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



# హర్ ఘర్ తిరంగా కార్యక్రమం విజయవంతం...



**అక్కన్నపేట, ఆగస్టు 10, (పీపుల్స్ డైరీ ):** అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ (బీజేపీ ) మండల కార్యవర్గ సమావేశం మరియు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మరియు మండల ఇన్ఛార్జ్ మాచర్ల కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హర్ ఘర్ తిరంగా ప్రచారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల ప్రకారం ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేసేలా ప్రజలను ప్రోత్సహి ంచాలి. ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికీ జాతీయ జెండాలను పంపిణీ చేసి, జాతీయ స్ఫూర్తిని నింపాలని కార్యకర్తలను కోరారు. స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులు.. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పిం చిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడానికి ఈ హర్ ఘర్ తిరంగా వేడుకలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. సర్ ప్రక్రియ: అక్కన్నపేట మండలంలో సర్ ప్రక్రియ దాదాపు 100% పూర్తయిందని తెలిపారు. మిగిలి ఉన్న కొన్ని ఫారమ్‌లను పూర్తి చేయడానికి బిఎల్ఓ ( బి ఎల్ ఓ )లతో మాట్లాడాలని సూచించారు. రాబోయే ఎన్నికల స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందున, హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని ప్రతి ఇంటికి చేరుకుని ప్రజలతో సంబంధాలు పెంచుకోవాలని, పార్టీ బలోపేతా నికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు నూనావత్ మోహన్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు,చెరుకు సంపత్, మడక రవికుమార్, మండల ఉపాధ్యక్షులు అర్జున్ నాయక్, సాంకె సంతోష్,మండల కార్యదర్శి. వేముల ప్రసాద్, జన్నరప్ కళ్యాణ్ విష్ణు,లావుడ్య రైనా నాయక్,మండల మోర్చ ల అధ్యక్షులు కిసాన్ మోర్చా అధ్యక్షులు ఇరుగుదినుల రాజకుమార్, ఎస్టి మోర్చా మాలోత్ రాజు నాయక్,ఎస్సీ మోర్చా. గేరుమల రాజు,ఓబీసీ మోర్చా గంగుల కుమార్,బీజేవైఎం అధ్యక్షులు సలేంద్ర తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్, జంగాపల్లి శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు పల్లె ప్రభాకర్ రెడ్డి, కొండ్ల సంజీవరెడ్డి,బోన్కూరి రజినీకాంత్,మిట్టపల్లి కుమార్, కనకయ్య,నేరెళ్ల రమేష్, గంపల మధు దారుణ రాజు,ఆవుల కుమార్, కుస రాజు, మూల చొక్కా రెడ్డి,పంగ శ్రీనివాస్ రెడ్డి, గుగులోత్ రాజు,గంధం సాయిలు, వడ్లూరి తేజ, మిట్టపల్లి సత్యనారాయణ, రాజు, హనుమంత రెడ్డి, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెత్తాచెదారంతో ఉన్న స్థలం.. నేడు 150 కుటుంబాలకు ఉపాధి కేంద్రం

- **11 ఏళ్ల క్రితం నిర్మించిన ఉస్మాన్ సేట్ షాపింగ్ కాంప్లెక్స్‌తో వ్యాపారులకు జీవనోపాధి**
- **ఐదు మసీదుల ఇమామ్, మౌజన్‌లకు నెలవారీ వేతనాల చెల్లింపునకు సహకారం**
- **అన్ని వర్గాల వ్యాపారులకు అవకాశం..**
- **గంగా జమునా తహజీబ్‌కు ప్రతీకగా నిలిచిన కాంప్లెక్స్**

**హుజూరాబాద్, ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ):** ఒకప్పుడు బస్టాండ్ ఎదురుగా ముళ్లపొదలు, చెత్తాచెదారంతో నిరుపయోగంగా ఉన్న స్థలం నేడు సుమారు 150 కుటుంబాలకు జీవనోపాధి కల్పించే వాణిజ్య కేంద్రంగా మారింది. గత 11 సంవత్సరాల క్రితం జామే మసీదు ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన ఉస్మాన్ సేట్ షాపింగ్ కాంప్లెక్స్ నేడు పలువురు చిరు వ్యాపారులకు ఆసరాగా నిలుస్తోంది. జామే మసీదు ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్‌మెంట్ కమిటీ అప్పటి అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, దివంగత మహమ్మద్ వహిదుల్లా ఖాన్, జనరల్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ అజీజ్, కోశాధికారి మహమ్మద్ జాఫర్‌తో పాటు మహమ్మద్ సలీం, మహమ్మద్ నవాబ్ పాషా, సయ్యద్ అబ్దుల్, మహమ్మద్ హుస్సేన్ షరీఫ్, మహమ్మద్ మజారుద్దీన్, సయ్యద్ మునీరుద్దీన్, మహమ్మద్ బాషుమియా తదితరుల ఆధ్వర్యంలో ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఉస్మాన్ సేట్ షాపింగ్ కాంప్లెక్స్ అందంగా కనిపిస్తూ, వివిధ వర్గాలకు చెందిన వ్యాపారులకు వాణిజ్య అవకాశాలను కల్పిస్తోంది. కాంప్లెక్స్‌లో దుకాణాలు నిర్వహిస్తున్న వ్యాపారుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 150 కుటుంబాలకు ఉపాధి లభిస్తోందని వారు తెలిపారు.

**మత సామరస్యానికి ప్రతీకగా..**

షాపింగ్ కాంప్లెక్స్‌లో హిందూ, ముస్లిం వర్గాలకు చెందిన వారు కలిసి వ్యాపారాలు నిర్వహిస్తూ పరస్పర సహకారంతో జీవనం సాగిస్తున్నామని వ్యాపారులు పేర్కొన్నారు. గంగా జమునా తహజీబ్‌కు ప్రతీకగా అందరూ కలిసిమెలిసి జీవిస్తూ తమకు నచ్చిన వ్యాపారాలు చేసుకుంటున్నామని తెలిపారు.

**మసీదుల నిర్వహణకు ఆదరణ**




షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా వచ్చే ఆదాయం జామే మసీదు నిర్వహణతో పాటు ఐదు మసీదులకు చెందిన ఇమామ్‌లు, మౌజన్‌లకు నెలవారీ వేతనాలు చెల్లించేందుకు ఉపయోగపడుతోందని తెలిపారు. ప్రతి నెల జామే మసీదు ద్వారా వారికి వేతనాలు అందించే అవకాశం కల్పించిన ఈ కాంప్లెక్స్ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు.

**తమకు దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం**

కల్పించిన మేనేజ్‌మెంట్ కమిటీకి వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు. ఒకప్పుడు నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని ఉపాధి, సేవా కార్యక్రమాలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో "జైల్ భరో" విజయవంతం




- రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలి

**సింగరేణి కారేపల్లి ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ):** సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) పిలుపులో భాగంగా, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ అనుబంధ అఖిల భారత ఐక్య రైతు సంఘం, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ), అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎస్) ఆధ్వర్యంలో కారేపల్లి మండల కేంద్రంలోని సినిమా సెంటర్‌లో సోమవారం "జైల్ భరో" నిరసన కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ ఆందోళన చేపట్టినట్లు నాయకులు తెలిపారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని వారు విమర్శించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి గుగులోత్ తేజ నాయక్, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ టేకులగూడెం సర్పంచ్, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, టి యు సి ఐ సంయుక్త మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ సక్రు, అధ్యక్షుడు నాగేశ్వరరావు, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి.రాకేష్, ఏఐపీకేఎస్ డివిజన్ నాయకులు రావుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రధాన డిమాండ్లు. రైతులకు అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) గ్యారంటీ చట్టాన్ని తక్షణమే తీసుకురావాలి. రైతుల అప్పుల సమస్యను పరిష్కరించేందుకు సమగ్ర రుణ విమోచన చట్టాన్ని అమలు చేయాలి. అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్ దేశాలతో చేసుకున్న రైతు వ్యతిరేక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి. రైతులు, సామాన్య ప్రజలపై భారాన్ని మోపే విద్యుత్ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలి. కార్మికుల హక్కులను దెబ్బతీసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి. రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా పంటల బీమా పథకాన్ని పునర్నిర్మించాలి. 2013 భూసేకరణ చట్టాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేసి భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి. 2006 అటవీ హక్కుల చట్టాన్ని సమ-ర్థవం తంగా అమలు చేసి ఆదివాసీల పోడు భూముల హక్కులను గుర్తించాలి. 2011 కౌలుదారుల చట్టాన్ని అమలు చేసి కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు, హక్కులు అందేలా చర్యలు తీసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ సామాన్య ప్రజలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికుల ప్రయోజనాలను విస్మరిస్తున్నాయని నాయకులు ఆరోపించారు. రైతు, కార్మిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ "జైల్ భరో" నిరసన కార్యక్రమంలో గుగ్గిల రాము, గుమ్మడి ఎర్రయ్య, గుమ్మడి కిరణ్, గుమ్మడి కళ్యాణ్ తదితర ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 12వ వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలి

- కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలం 4 లేబర్ కోడ్ ల రద్దుకు సహకరిస్తాం
- కార్మిక హక్కులను కాల రాస్తున్న కేంద్రం- ఎమ్మెల్యే గండ్ర..
- కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బిజెపి
- 12 వేజ్ బోర్డు అమలు చేయకుంటే సమ్మె తప్పదు
- విద్యార్థి ఉద్యమంలా కార్మికులు ఉద్యమించాలి
- హెచ్చరించిన జాతీయ కార్మిక సంఘాల జేఏసీ
- జిఎం కు వినతి పత్రం అందజేసిన కార్మిక సంఘాలు




**భూపాలపల్లి : ఆగస్ట్ 10 పీపుల్స్ డైరీ..** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సింగరేణి కార్మికులకు వెంటనే 12వ వేతన ఒప్పందాన్ని కమిటీ వేసి అమలు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయం ముందు సింగరేణి జాతీయ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని కార్మికులకు తన సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 12వ జాతీయ బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని, అవి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని విమర్శించారు. ఈ నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో ఉన్న 11 మంది ఎమ్మెల్యేలం నాలుగు లేబర్ కోట్ల రద్దు కోసం మావంతుగా ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు నల్ల చట్టాలను అమలు కాకుండా అడ్డుకుంటమన్నారు. బొగ్గు బ్లాకులను వేలం వేయడం వల్ల సింగరేణి సంస్థతో పాటు లక్షలాది మంది కార్మికుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బొగ్గు బ్లాకులను వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణి సంస్థకు కేటాయించాలని, కోయగూడెం ఓసీ-3 బొగ్గు గనిని కూడా సింగరేణికే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్తంగా అమలులో ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకొచ్చిన లేబర్ కోడ్ లు అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చేలా రూపొందించబడ్డాయని విమర్శించారు. సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలకు ప్రాధాన్యం ఇస్తూ బొగ్గు బ్లాకులను వేలం వేస్తోందని అన్నారు. ఈ విధానం వల్ల ప్రభుత్వ రంగ సంస్థలు బలహీనపడటమే కాకుండా కార్మికుల ఉపాధి భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులు, శ్రమ చట్టాలు, ట్రేడ్ యూనియన్ ఉద్యమాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టే విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 12వ జాతీయ బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేసి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లకార్మికుల సమస్య పరిష్కరించకుంటే సమ్మె తప్పదు

**విద్యార్థి ఉద్యమ స్ఫూర్తితో కార్మిక సంఘాలుగా ఉద్యమిస్తాం : జాతీయ సంఘాల హెచ్చరిక**

సింగరేణి కార్మికులకు 12వ వేజ్ బోర్డు వెంటనే అమలు చేయాలని లేదంటే సమ్మె తప్పదని సింగరేణి జాతీయ సంఘాల జేఏసీ నాయకులు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఐ ఎన్ టి యు సి జోగబుచ్చయ్య, సిఐటియు నాయకులు దుద్దల సాయిలు, హెచ్ఎంఎస్ నాయకులు నరేష్ నేత లు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 12వ వేతన ఒప్పంద కమిటీ వేసి వెంటనే అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ జేఏసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జి ఎం కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. రెండు గంటల పాటు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ ల పేరుతో కార్మికులకు అమలు చేయవలసిన 12వ వేజ్ బోర్డు కమిటీ వేయకుండా కాలయాపన చేస్తుందని వారు మండిపడ్డారు. దేశ రాజధానిలో విద్యార్థులు కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమించిందని వెంటనే కేంద్రం దిగివచ్చి కేంద్రమంత్రి రాజీనామా చేసే స్థాయిలో ఉద్యమించారని గుర్తు చేశారు. అదే స్థాయిలో కార్మికులు హక్కులను సాధించుకునే వరకు కేంద్ర ప్రభుత్వం దిగివచే వరకు వేతన ఒప్పందం అమలు చేసే వరకు అవసరమైతే సమ్మె చేసి ఉద్యమించాలని ఈ సందర్భంగా వారు కార్మికుల లకు పిలుపుని చ్చారు. అనంతరం జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మహా ధర్నాలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా, నూకల చంద్రమౌళి, తోట రామచందర్, రవికుమార్, ఐ ఎన్ టి యు సి నాయకులు మధుకర్ రెడ్డి, హెచ్ఎంఎస్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు అధిక పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి

- ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువత సమస్యలను పరిష్కరించాలి: పి వై ఎల్ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్




**సింగరేణి (కారేపల్లి) ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ):** వ్యవసాయ రంగాన్ని దేశీయ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధంగా కేంద్ర ప్రభుత్వం చేసుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని ప్రగతిశీల య-ువజన సంఘం (పి వై ఎల్) తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం కారేపల్లి మండల కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా భూక్య శివ నాయక్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలను రూపొందిస్తూ రైతులు, కార్మికులు, సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాల కారణంగా దేశంలో పేదరికం, ఆర్థిక అసమానతలు మరింత పెరుగుతున్నాయని అన్నారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో బ్రిటిష్ పాలకులను దేశం నుంచి వెళ్లగొట్టేందుకు ప్రజలు ఏకమై పోరాడినట్లే, నేడు దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థల ఆధిపత్యం నుంచి కాపాడేందుకు ప్రజలు, రైతులు, కార్మికులు, యువత ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల పంటలకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) గ్యారంటీ చట్టం తీసుకురావాలని, రైతులకు రు-ణమాఫీ చట్టం చేసి అమలు చేయాలని, కొత్త పంట రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రైతులకు నష్టం కలగకుండా వ్యవసాయ రంగానికి రక్షణ కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యుత్ సవరణ చట్టం-2025ను రద్దు చేయాలని, రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న విత్తన బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతు వ్యతిరేక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటించి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు విద్యార్థులు, యువత సమస్యలను పరిష్కరించాలని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం 84వ సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆగస్టు 10న నిర్వహించే "జైల్ భరో" కార్యక్రమాన్ని క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో విజయవంతం చేయాలని ప్రజలు, రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని భూక్య శివ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ యు, పి వై ఎల్ నాయకులు కార్తీక్, దినేష్, ప్రకాష్, అభిరామ్, కళ్యాణ్, ప్రసాద్, నాగేష్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను తలపిస్తున్న మేడ్చల్ డ్రైనేజీలు

**అయ్యప్పస్వామి కామాన్ వద్ద రోడ్డుపైకి మురుగునీరు.. రాకపోకలకు నరకయాతన**



**మేడ్చల్ ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ డివిజన్ పరిధిలోని అయ్యప్పస్వామి కావాన్ వద్ద డ్రైనేజీ సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. డ్రైనేజీలు పూర్తిగా నిండిపోవడంతో మురుగునీరు రోడ్డుపైకి చేరి చెరువును తలపిస్తోంది. దీంతో ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే విద్యార్థులు, ఉద్యోగస్తులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. మురుగునీటిని దాటుకుంటూ వెళ్లాల్సి రావడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు సైతం రోడ్డుపై గుంతలు, మురుగునీటి కారణంగా ప్రమాదాల భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షం వస్తే పరిస్థితి మరింత దారుణం. వర్షపు నీటితో పాటు డ్రైనేజీ నీరు రోడ్డుపైకి చేరడంతో మొత్తం రహదారి మురుగునీటితో నిండిపోతోందని స్థానికులు చెబుతున్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దుర్వాసన, అపరిశుభ్ర వాతావరణంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇకనైనా అధికారులు స్పందించి డ్రైనేజీలకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని, రోడ్డుపై నిలిచిన మురుగునీటిని తొలగించి, డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత విషమించకముందే శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# మేడ్చల్ డివిజన్ సమస్యల సుడిగుండం

**అధికారులకు ప్రజల గోడు పట్టదా?**



**మేడ్చల్ ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పట్టణం మౌలిక వసతుల సమస్యలతో సతమతమవుతోంది. పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు, గుంతలమయమైన రహదారులు, సక్రమంగా లేని తాగునీటి సరఫరా, వెలగని వీధి దీపాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షానికే రోడ్లపై నీరు నిలిచి చెరువులను తలపిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఏళ్లుగా కొనసాగుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలు పొంగిపొర్లడం వల్ల మురుగు నీరు రోడ్లపైకి చేరుతుండగా, గుంతల రోడ్లతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. వీధి దీపాలు పనిచేయని ప్రాంతాల్లో రాత్రివేళ చీకటి అలుముకుంటుండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పూర్తిస్థాయిలో పరిష్కారం కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలే సక్రమంగా లేని పరిస్థితుల్లో మేడ్చల్‌లో అధికార యంత్రాంగం పనిచేస్తుందా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి, తాత్కాలిక చర్యలకు పరిమితం కాకుండా శాశ్వత పరిష్కారాలు చూపాలని మేడ్చల్ ప్రజలు కోరుతున్నారు.

# మాజీ సర్పంచ్ మేకల బాయమ్మ మృతి.. పద్మజగన్ రెడ్డి సంతాపం



**మేడ్చల్ ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ ఉమ్మడి మండల రాజబొల్లారం గ్రామ మాజీ సర్పంచ్ మేకల బాయమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు స్వగ్రామ పంచాయతీ పరిధిలోని ఘనపూర్‌లో నిర్వహించారు. బాయమ్మ మృతి విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ అపమ్మగారి పద్మజగన్ రెడ్డి ఘనపూర్‌కు వెళ్లి ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా పద్మజగన్ రెడ్డి మాట్లాడుతూ.. తాను ఎంపీపీగా పనిచేసిన సమయంలో మేకల బాయమ్మ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వర్తించారని గుర్తుచేశారు. ఆ సమయంలో ఇద్దరం కలిసి రాజబొల్లారం గ్రామ అభివృద్ధికి సంబంధించిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నామని తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారానికి బాయమ్మ ఎంతో కృషి చేశారని అన్నారు. బాయమ్మ భర్త రాములు సైతం గతంలో ఎంపీటీసీ సభ్యుడిగా సేవలందించారని తెలిపారు. భార్యాభర్తలు ఇద్దరూ రాజబొల్లారం గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేశారని పేర్కొన్నారు. బాయమ్మ మృతి గ్రామానికి తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని పద్మజగన్ రెడ్డి ఆకాంక్షించారు.

# దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ధర్నా విజయవంతం



**ఆళ్ళపల్లి ఆగస్టు 10(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రము లో CITU యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక వ్యతిరేక 4లేబర్ కొడ్లను. 29 కార్మిక చట్టాలను రద్దు చేయాలి కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ. ఈరోజు అల్లపల్లి మండల కేంద్రంలో ఆగస్టు 10న కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కుల సౌకర్యాలపై దాడి చేస్తూ యాజమాన్లకు ప్రయోజనం కలిగించే విధంగా. 2025 నవంబరు 21న 4లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చింది 29 కార్మిక చట్టాలను రద్దు చేసింది వీటివల్ల కార్మికులు, ఉద్యోగులపై పనిభారం పెరుగుతుంది జీతభత్యాలు పెరగవు ఉద్యోగ భద్రత ఉండదు సంక్షేమ పథకాలు అమలుకు. నీరుకరుతుంది వీటిని దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఐకెపి వివో ఏ. అంగన్వాడి ఆశ మిడ్ డే మీల్స్ వంటి కార్మికులపై పని భారం పడుతుంది 8 గంటల పని కి 12 గంటలకు పని భారం పడుతుంది ప్రభుత్వ గౌరవ వేతనం 18,500 నుండి 26వేల రూపాయల వరకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం మాత్మ గాంధీ ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశారు దీనివల్ల వ్యవసాయ. కార్మికుల ఉపాధి దెబ్బతింటుంది నూతన విద్యా విధానం వల్ల విద్యారంగం పూర్తిస్థాయి కార్పొరేటీకరణ అవుతుంది విద్యుత్ సవరణ బిల్లు వంటి వినియోగదారులపై భారం పడుతుంది ప్రభుత్వం విద్యుత్తు రంగం ప్రైవేట్ పరం అవుతుంది రైతుల గిట్టుబాటు ధర ఇతర సమస్యలు ఎదుర్కొంటున్నారు వీటన్నిటికీ నిరసనగా దేశవ్యాప్తంగా అన్ని . కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 2026 ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమానికి పిలుపునిచ్చాయి దేశవ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు . కేంద్ర బిజెపి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని తెలియజేయడం జరిగింది . కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆళ్లపల్లి మండల CPI పార్టీ మాజీ వైస్ ఎంపీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు కొమరం హనుమంతరావు వివో ఏ మండల అధ్యక్షులు దొడ్డి రాము సిఐటియు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సుగుణ. బోజమ్మ సుభద్ర. జయశ్రీ. శిరీష పార్వతి సుభద్ర. కోటమ్మ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది

# సమృద్ధిగా వర్షాలు కురవాలని వరుణ యాగం

## హసన్‌పర్తి మార్కండేయ శివాలయంలో ప్రత్యేక పూజలు



**హసన్‌పర్తి, ఆగస్ట్ 10 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ హసన్‌పర్తిలోని శ్రీ మార్కండేయ శివాలయంలో వరుణ యాగం నిర్వహించారు. హనుమకొండ జిల్లా జంగమ సమాజం అర్చక పురోహితుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య యాగం భక్తిశ్రద్ధలతో సాగింది. వర్షాభావ పరిస్థితులు తొలగి రాష్ట్రం సస్యశ్యామలంగా మారాలని, చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని వరుణ దేవునికి ప్రత్యేక పూజలు చేశారు. రైతుల అభివృద్ధి, పాడిపంటల సమృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అర్చకులు ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో జంగమ సమాజం జిల్లా అధ్యక్షుడు గురుమూర్తి గురుదత్తు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోవిలవాయి మఠం సురేష్‌బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానిరంజన్ సిద్ధాంతి, మాజీ కౌన్సిలర్ శివకుమార్, దశముకి శివప్రసాద్, రాజేష్‌కుమార్, సంపత్, భద్రదేవ్, చరణ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు. మహిళా ప్రతినిధులు ఉమాదేవి, గిరిజ, భార్గవితో పాటు భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశాం

# పురుగుమందుల జాగ్రత్తలపై అవగాహన

## ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చంద్రయ్య



**సైదాపూర్ ఆగస్టు 10 ( పీపుల్స్ డైరీ ) :** వెంకటేశ్వర్ల పల్లి: డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ సహకారంతో, నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో బి సి ఐ ఉత్తమ పత్తి నిర్వహణ పద్ధతుల్లో భాగంగా వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో రైతులకు పురుగుమందుల జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలిటేటర్ దమయంతి తో పాటు గ్రామ సర్పంచి రాయిశెట్టి చంద్రయ్య మాట్లాడుతూ, రైతులు పురుగు మందులను సిఫార్సు చేసిన మోతాదులో మాత్రమే ఉపయోగించాలని, పురుగుమందుల లేబుల్‌పై ఉన్న సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పురుగుమందులు పిచికారీ చేసే సమయంలో వ్యక్తిగత రక్షణ పరికరాలు ( పి పి ఈ ఉపయోగించడం ద్వారా ఆరోగ్యపరమైన ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అనంతరం వావిలి ఆకుల కషాయం తయారీపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ నిర్వహించి, దాని తయారీ విధానం, సహజ పంట రక్షణ పద్ధతిగా ఉపయోగాలు మరియు ప్రయోజనాలను రైతులకు వివరించారు. అలాగే అత్యంత ప్రమాదకరమైన పురుగుమందులు ( హెచ్ హెచ్ పి ఎస్ ) వల్ల కలిగే ప్రమాదాలు, తీసుకోవాల్సిన నివారణ చర్యలు, సురక్షితమైన ప్రత్యామ్నాయాలు మరియు ఉత్తమ పంట రక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం గ్రామంలో హెచ్ హెచ్ పి అవగాహన ర్యాలీ నిర్వహించి, రైతులు మరియు గ్రామ ప్రజలకు పురుగుమందుల సురక్షిత వినియోగం, హెచ్ హెచ్ పి ల వల్ల కలిగే ప్రమాదాలు మరియు పర్యావరణహిత పంట రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలిటేటర్లు తిరుపతి, రావుల లత, గ్రామ సర్పంచ్ మరియు రైతులు ఐలయ్య బిక్షపతి శ్రీనివాస్ రమేష్ చంద్రయ్య పాల్గొన్నారు.

# క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా బోనాల వేడుకలు



**ఆర్మూర్, ఆగస్టు, 10 (పీపుల్స్ డైరీ) :** చేపూర్ ఆర్మూర్‌లోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబించేలా బోనాల వేడుకలను శనివారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ అల్జాపూర్ దేవాందర్, కళాశాల కోశాధికారి అల్జాపూర్ గంగాధర్, కళాశాల కార్యదర్శి మరియు ప్రతినిధి, కళాశాల ప్రిన్సిపాల్ ఐతీ కట్కం శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కళాశాల ాూ బి నరేందర్, సోషల్ మీడియా ఇంచార్జ్ శృతిన్, అన్ని విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు స్వాగత ప్రసంగం చేస్తూ బోనాల పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సంస్కృతి మరియు సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణలో తరతరాలుగా కొనసాగుతున్న బోనాల సంప్రదాయం భక్తి, విశ్వాసం, ఐక్యతకు ప్రతిరూపమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆధునిక విద్య, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభ్యసించడంతో పాటు తమ ప్రాంతీయ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళలను కూడా గౌరవించి, వాటి గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు. కళాశాలలో విద్యార్థుల విద్యా అభివృద్ధితో పాటు సాంస్కృతిక, సామాజిక విలువలను పెంపొందించేందుకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధి నెలకొనాలని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ బోనాల వేడుకలను కళాశాల ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

### బోనాల పండుగ ప్రాముఖ్యత

ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, బోనాలు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన ప్రముఖ పండుగ అని, అమ్మవారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించడం ఈ పండుగలో ప్రధాన సంప్రదాయమని తెలిపారు. తెలంగాణ ప్రజల జీవన విధానం, ఆచార వ్యవహారాలు, జానపద కళలు, సంప్రదాయాలను బోనాల పండుగ ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. యువత తమ సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకొని వాటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో బోనం ఊరేగింపును సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను తలపై ధరించి, భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణమంతా తెలంగాణ జానపద సంగీతం, నృత్యాలతో సందడిగా మారింది.

### మహంకాళి అమ్మవారికి బోనం సమర్పణ

బోనం ఊరేగింపు అనంతరం శ్రీ మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించి, విద్యార్థులు, కళాశాల అభివృద్ధి, అందరి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల కోసం అమ్మవారి ఆశీస్సులు కోరారు.

### ప్రిన్సిపాల్ సందేశం

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కట్కం శ్రీనివాస్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు ఆధునిక విద్యతో పాటు తమ సంస్కృతి, సంప్రదాయాలను కూడా గౌరవించాలని సూచించారు. కళాశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధితో పాటు సాంస్కృతిక విలువలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి శ్రీ అల్జాపూర్ చైతన్య, డిప్యూటీ డైరెక్టర్ (టారిఫ్ ఇంజినీరింగ్), తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్, హైదరాబాద్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగను కళాశాలలో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు తమ చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. బోనాలు వంటి పండుగలు సమాజంలో ఐక్యత, భక్తి, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సంప్రదాయాలను గౌరవిస్తూ భవిష్యత్తులో వాటిని కాపాడేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

### పోతురాజు ప్రదర్శన

అనంతరం నిర్వహించిన పోతురాజు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోతురాజు నృత్యంతో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందిలో ఉత్సాహం వెల్లివిరిసింది. తెలంగాణ జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ బోనాల జానపద నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం తెలంగాణ జానపద గీతాలు, తెలంగాణ సంప్రదాయ నృత్య ప్రదర్శనలు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే నాటికలు నిర్వహించారు.

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించడంతో పాటు తెలంగాణ పల్లె జీవన విధానం, సంప్రదాయాలు, జానపద కళల వైభవాన్ని చాటిచెప్పాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జ్‌గా శ్రీమతి రమణి మేడమ్ వ్యవహరించారు. ఆమె ఆధ్వర్యంలో బోనాల వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు, బోనం ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలను సమన్వయం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చేందుకు కృషి చేసిన శ్రీమతి రమణి మేడమ్‌ను కళాశాల యాజ మాన్యం, అధ్యాపకులు అభినందించారు. కార్యక్ర మం చివరలో నిర్వాహకులు కృతజ్ఞతలు (వోట్ అఫ్ థాంక్స్) తెలియజేస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన కళాశాల యాజమాన్యం, ముఖ్య అతిథులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.

# పచ్చని చెట్లకు గొడ్డలి.. ఎండిన చెట్టుకు రక్షణ!

- గణపురంలో ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం..
- ప్రమాదకరంగా మారిన భారీ వృక్షం
- ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యానికి ఇదో నిదర్శనం
- రోడ్డు విస్తరణలో పచ్చని చెట్ల తొలగింపు.. ప్రమాదకర వృక్షం మాత్రం అలాగే
- వర్షాకాలంలో ఎప్పుడు కూలుతుందోనని ప్రజల్లో ఆందోళన
- రహదారిపై పడితే రాకపోకలకు అంతరాయం.. విద్యుత్ వైర్లపై పడితే ప్రమాదం
- ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోని అధికారులు
- వెంటనే చెట్టును తొలగించాలని స్థానికుల డిమాండ్
- ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి



**గణపురం:** గణపురం మండల కేంద్రంలో ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రహదారి వెంట ఉన్న పచ్చని చెట్లను తొలగించిన అధికారులు.. అదే ప్రాంతంలో పూర్తిగా ఎండిపోయి ప్రమాదకరంగా మారిన భారీ వృక్షాన్ని మాత్రం తొలగించకుండా అలాగే వదిలేయడం తీవ్రవిమర్శలకు తావిస్తోంది. రోడ్డు విస్తరణ కోసం చెట్లను తొలగించడంలో చూపిన శ్రద్ధ.. ప్రమాదకరంగా మారిన చెట్టును తొలగించడంలో ఎందుకు చూపడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న ఈ భారీ వృక్షం పూర్తిగా ఎండిపోయి బలహీనంగా మారింది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో తరచూ ఈదురుగాలులు, వర్షాలు కురుస్తుండటంతో ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. చెట్టు కొమ్మలు సైతం ఎండిపోయి ఉండటంతో గాలులు బలంగా వీచిన సమయంలో విరిగిపడే ప్రమాదం ఉందని చెబుతున్నారు. నిత్యం వాహనాలు, పాదచారులతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి పక్కనే ఈ చెట్టు ప్రమాదకరంగా నిలిచి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ చెట్టు అకస్మాత్తుగా రహదారిపై కూలితే వాహనదారులు, పాదచారులకు తీవ్ర ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. చెట్టు రహదారిపై అడ్డంగా పడితే రాకపోకలు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడటమే కాకుండా.. సమీపంలోని విద్యుత్ వైర్లపై పడితే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే ప్రమాదం కూడా ఉందని అంటున్నారు. షార్ట్‌సర్క్యూట్ లేదా ఇతర విద్యుత్ ప్రమాదాలకు కూడా అవకాశం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పచ్చగా ఉన్న చెట్లను తొలగించిన అధికారులు.. ప్రజల భద్రతకు ముప్పుగా మారిన ఎండిపోయిన భారీ చెట్టును మాత్రం అలాగే వదిలేయడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోందని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే ప్రమాదాన్ని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెబుతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రహదారి వెంట ఉన్న ప్రమాదకరమైన ఎండిపోయిన వృక్షాన్ని వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. వర్షాకాలం నేపథ్యంలో రహదారి వెంట ఉన్న చెట్లను సమగ్రంగా పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న వాటిని గుర్తించి తొలగించాలని, తద్వారా వాహనదారులు, పాదచారులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత హడావుడి చేయడం కంటే.. ప్రమాదం జరగకముందే అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# చదువుకున్న యువతకు 75% సబ్సిడీతో గొర్రెల ఫారాలు మంజూరు చేయాలి

- ఈ నెల 22న భారీ ర్యాలీ.. 23, 24 తేదీల్లో రాష్ట్ర 4వ మహాసభలు

**మేడ్చల్ ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ):-** గొర్రెలు, మేకల పెంపకం దారుల కుటుంబాల్లో చదువుకున్న యువతీ యువకులకు 75 శాతం సబ్సిడీతో గొర్రెల ఫారాలు ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు మంజూరు చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని ఎల్లంపేట, సోమారం, ఉద్దమర్రి గ్రామాల్లో సంఘం ఆధ్వర్యంలో ఇంటింటా కరపత్రాల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 22, 23, 24 తేదీల్లో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా చెంగిచెర్లలో నిర్వహించనున్న సంఘం రాష్ట్ర4వ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్లంపేట, సోమారం గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో లింగయ్య మాట్లాడుతూ.. గొర్రెలు, మేకల పెంపకందారుల కుటుంబాల్లో చదువుకున్న యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు లభించకపోవడంతో ఉపాధి కోసం వివిధ పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. అలాంటి యువతకు ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో గొర్రెల ఫారాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. గొర్రెలు, మేకల మేత కోసం పెంపకందారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం కనీసం 20 ఎకరాల భూమిని కొనుగోలు చేసి మేత భూమిగా కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే 50 సంవత్సరాలు దాటిన గొర్రెల కాపరులందరికీ నెలకు రూ.5 వేల పెన్షన్ అందించాలని కోరారు. ప్రమాద వశాత్తు మరణించే గొర్రెల కాపరుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 22న భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు, 23, 24 తేదీల్లో రాష్ట్ర 4వ మహాసభలు జరుగుతాయని లింగయ్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గొర్రెలు, మేకల పెంపకం దారులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పరికి మధుకర్, రాష్ట్ర నాయకులు కడెం లింగయ్య, చెల్ల మల్లయ్య, జిల్లా కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య, ఎల్లంపేట సొసైటీ అధ్యక్షుడు సలేంద్రి మల్లేష్, సలేంద్రి సత్యనారాయణ, చీరల శ్రీశైలం, సోమారం గ్రామ సొసైటీ అధ్యక్షుడు ఇటబోయిన రమేష్, ఉద్దమర్రి సొసైటీ అధ్యక్షుడు వట్టెల బలేష్ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ వినాశనకర విధానాలకు ప్రతిఘటన తప్పదు

## రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో

## స్తంభించిన ట్రాఫిక్ - నాయకులను అరెస్టు చేసిన పోలీసులు




**మట్టెవాడ, ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ) :** స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు, లేబర్ కోడ్స్ లాంటి వినాశనకర విధానాలతో రైతులను కార్మికులను అధోగతి పాలు చేస్తున్న మోడీ ప్రభుత్వానికి ప్రతిఘటన తప్పదని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కెఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, జిల్లా కన్వీనర్లు చుక్క మొగిలి, సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, సుధమల్ల భాస్కర్, వల్లందాస్ కుమార్, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఐఎన్.టియుసి జిల్లా కార్యదర్శి పాశం రవి, ఐఎఫ్.టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐసీసీటియు జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి హెచ్చరించారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కెఎం) రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్ భరో పిలుపులో భాగంగా వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో భారీ రాస్తారోకో చేపట్టారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దాంతో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ఈ క్రమంలో పోలీసులు కలగజేసుకొని రాస్తారోకో చేస్తున్న రైతు కార్మిక సంఘాల నాయకులను బలవంతంగా అరెస్టు చేసి ఆందోళనను విరమింప చేశారు. ఈ సందర్భంగా ఎస్.కెఎం జిల్లా కన్వీనర్ కుసుంబ బాబురావు, కార్మిక సంఘాల బాధ్యుడు గంగుల దయాకర్ అధ్యక్ష వర్గంగా జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వదేశీ నినాదం పేరు చెప్పి ఆచరణలో అమెరికా లాంటి విదేశాలకు అనుకూలంగా విధానాల రూపకల్పన చేసి స్వదేశీ వ్యవసాయాన్ని రైతులను సంక్షోభంలోకి నెట్టివేస్తున్నారని ఈ క్రమంలో రైతు ఆత్మహత్యలు పెరిగి పోతున్నాయని రైతులు వ్యవసాయాన్ని వదిలి కూలీలుగా కార్మికులుగా మారిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులతో పండిన పంటలకు సరైన మార్కెట్ సౌకర్యం లేక గిట్టుబాటు ధర రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టివేసే విధంగా 32 దేశాలతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను చేసుకొని అక్కడి ఉత్పత్తులను మన దేశంలోకి అనుమతించడం దారుణం అన్నారు. అమెరికా లాంటి దేశంలో రైతులకు అనేక సబ్సిడీలు రాయితీలు అందించి ప్రోత్సహిస్తుంటే మనదేశంలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలన్నారు. అలాగే రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని మద్దతు ధర రుణ విముక్తి చట్టం చేయాలని కేంద్ర విద్యుత్తు విత్తన చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబరు కోడ్స్ ను తక్షణమే రద్దుచేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు చేయాలని కోరారు. లేకపోతే రైతులు కార్మికులు ఐక్యంగా ప్రజలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు సింగతి సాంబయ్య, నర్ర ప్రతాప్, నెట్టెం నారాయణ, చుంచు జగదీశ్వర్, మాలోతు సాగర్, పుల్ల రమేష్, ఓదెల రాజన్న, బండి వెంకటేశ్వర్లు, హంసల్ రెడ్డి, బొల్లు ఎల్లయ్య, ఎంఏ పాషా, చుక్క శోభ, పూలక్క, పిడిఎస్.యు పృధ్వి, నర్సింగం, బాబు, రామస్వామి, చిన్న రాజేందర్, ఐలయ్య, ఎగ్గని మల్లికార్జున్, మాలి ప్రభాకర్, గణిపాక ఓదేలు, అప్పనపుడి నరసయ్య, నలివెల రవి, సుమంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

## దాసరి సుధాకర్‌కు ఆర్థిక సహాయం



**గోవిందరావుపేట, ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి కోటగడ్డ గ్రామానికి చెందిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాసరి సుధాకర్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సుధాకర్‌కు మంత్రి దనసరి సీతక్క వ్యక్తిగత సహాయకులు బరిగెల భాస్కర్ సోమవారం గార్డెన్ ఆస్పత్రికి వెళ్లి సుధాకర్ను పరామర్శించారు, అనంతరం మంత్రి సీతక్క ఆదేశాల మేరకు భాస్కర్ 50 వేల రూపాయల చెక్కును సుధాకర్ అందజేశారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు ఆపద సమయంలో సహాయ సహకారాలు అందజేయనున్నట్లు మంత్రి తెలియజేసినట్లు భాస్కర్ తెలిపారు,

## ఎమ్మార్పీఎస్ 13వ వార్డు కమిటీ ఏకగ్రీవ ఎన్నిక




**భూపాలపల్లి, ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ) :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ ఖాసీంపల్లి వార్డు నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి శ్యామ్ బాబు ఆదేశాల మేరకు భూపాలపల్లి టౌన్ ఇన్‌చార్జిలు అంతడుపుల సురేష్ మాదిగ, దోర్నాల భరత్ మాదిగ, మంద తిరుపతి మాదిగల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. 13వ వార్డు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా మొకిడి రఘుపతి మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మొకిడి నవీన్ కుమార్ మాదిగ, అధికార ప్రతినిధిగా మొకిడి మహేష్ మాదిగ, ఉపాధ్యక్షు డిగా బండారి సుమన్ మాదిగ, కార్యదర్శిగా ఆకునూరు శ్రీనివాస్ మాదిగ, ప్రచార కార్యదర్శి గా బండారి రాజేందర్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా కన్నూరి శ్రీకాంత్, మొకిడి జగదీష్, చేరిపెల్లి శ్రావణ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేయడంతో పాటు మాదిగల హక్కులు, రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా పనిచేయాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేణిగుంట్ల రవి మాదిగ, మంగళపల్లి తిరుపతి మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా కో ఇంచార్జ్ మేడిపల్లి సుమన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మోకిడి సురేష్ మాదిగ, బోడికల శ్రీకాంత్ మాదిగ, రేణిగుంట్ల రాజ్ కుమార్ మాదిగ, అల్లూరి చందు మాదిగ తదితరులు పాల్గొన్నారు

## అనితారెడ్డి దంపతులకు గ్లోబల్ బెస్ట్ కపుల్ అవార్డు



**మట్టెవాడ, ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ):** ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్, గ్లోబల్ హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ అండ్ కన్జుమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంస్థ హైదరాబాద్ వారు అనురాగ్ సొసైటీ చైర్మన్, కేయూ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ కరుకాల అనితారెడ్డి - రాంరెడ్డి దంపతులకు వారు సమాజానికి, అనాథలకు, దివ్యాంగులకు, మహిళలకు, వృద్ధులకు గత 30 సంవత్సరాలుగా నిస్వార్థంగా అందిస్తున్న సమాజ సేవలను గుర్తించి గ్లోబల్ బెస్ట్ కపుల్ అవార్డు-2026" అవార్డును అందించారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి మాట్లాడు తూ ఒకే మాట, ఒకే బాట, ఒకే సేవ అంటూ జీవితంలోనే కాక సమాజ సేవలోను ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్న డాక్టర్ అనితా రెడ్డి దంపతులను గ్లోబల్ బెస్ట్ కపుల్ - 2026 ఎంపిక చేసి ఈ అవార్డును అందించడం మా సంస్థకు గర్వకారణంగా ఉందని తెలిపారు.

## రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి : ఎంసిపిఐ



**శాయంపేట, ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ) :** రైతులు కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న చట్ట వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్క్ లిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగా ఎంసిపిఐ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా శాయంపేట మండలంలోని మాందారి పేట ప్రధాన రహదారిపై ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలంటూ 32 దేశాలతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని రాస్తారోకో చేశారు. ఈ రాస్తారోకోలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి ఉస్మాన్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, నీల రవీందర్, చీపురు ఓదయ్య, కూసం బుచ్చయ్య, పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి, నాలిక సునీల్, సూర్య ప్రకాష్, సదానందం, మల్లయ్య, బలుగూరి రాజే శ్వరరావు, దుర్గయ్య, లడే కిషన్, కుసుంబ రమేష్, సమ్మయ్య, నాలిక రాజమౌళి, వక్కల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం రాయితీ రుణాలు అందించాలి : మల్లేష్

**చిట్యాల, ఆగస్టు10 (పీపుల్స్ డైరీ) :** యువతకు స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదు అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారని కానీ లబ్ధిదారులకు నేటి వరకు రాయితీ రుణాలు అందలేదని వారికి రాయితీ రుణాలు అందించాలని ఆయన తెలిపారు. రాజీవ్ యువ వికాసంతో




# జైల్ భరో భారీ ర్యాలీ..

## హక్కుల కోసం నిరసన తెలిపిన కార్మిక, కర్షక జనం

**నూగురు వెంకటాపురం, ఆగస్టు 10(పీపుల్స్ డైరీ) :** కార్మిక కర్షక హక్కుల పరిరక్షణ కోసం సిఐటియు, ఏఐఏ డబ్ల్యూయూ, ఏఐకెఎస్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ యార్డ్ నుండి ఎన్టీఆర్ జంక్షన్ వరకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమిద్దాం.. హక్కులను పరిరక్షించుకుందాం.. దేశ సంపదను దోచిపెడుతున్న కార్పొరేట్లకు వ్యతిరేకంగా పోరాడుదాం.. అంటూ నినాదాలతో సుమారు మూడు కిలోమీటర్ల మేర ర్యాలీ చేశారు. అనంతరం ఎన్టీఆర్ సెంటర్లో జరిగిన ధర్నాను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గ్యానం వాసు మాట్లాడుతూ.. కార్మికులును హరించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు పరచాలని కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, వీబీజీ రాంజీ బిల్లును రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని, స్కిమ్ వర్కర్లకు పర్మినెంట్ చేయాలని పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలు రాస్తే సహించే ప్రసక్తే లేదని హక్కులు కల్పించేంత వరకు పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర అన్ని పంటలకు కల్పించాలని, కేంద్ర విద్యుత్ సవరణ బిల్లు 2025 వెంటనే రద్దు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘం జిల్లా నాయకులు కుమ్మరి శీను, కట్ల నరసింహాచారి, చిట్టెం ఆదినారాయణ వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు దేవి, సుహాసిని, నిర్మల, బ్రహ్మం, రంజిత్ రాంప్రసాద్, సుధాకర్, రాజు, మంగ వేణి, మల్లక్క, ఎన్వి వెంకటరమణ, సడలు, పి.రత్నకుమారి, శశింతల, సత్యవతి, పి.శ్రీను, కే.వెంకటనర్సయ్య, కురుసం మల్లయ్య, పి కృష్ణ సోలం రంగయ్య, కోట నాగేశ్వరరావు, కాపుల వెంకటేశ్వర్లు, బి సాంబి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం ఆలయ తుది దశ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### పంచాయతీరాజ్,శాఖ మంత్రి దనసరి సీతక్క

**గోవిందరావుపేట, ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ) :** తాడ్వాయి మండల పరిధి మేడారం ఆలయంలో చేపట్టిన తుది దశ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. సోమవారం తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క--సారలమ్మ వనదేవతలను మంత్రి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మేడారంలో చేపడుతున్న ఏర్పాట్లను, ఆలయ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న పీటీ బీమ్స్, క్యూ లైన్లు, మీడియా టవర్లు, గ్రానైట్ పనులను పరిశీలించిన మంత్రి, వాటి పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ ప్రాంగణం వెనుక భాగంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న క్యూ లైన్‌కు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి, భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈవో కార్యాలయ పరిసరాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16వ తేదీన పర్యటించనున్న సందర్భంగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ, సంపత్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, డీపీఓ వెంకయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఆలయ ఈవో, అధికారులు పాల్గొన్నారు.



## 12న అంబేద్కర్ యువజన సంఘం సభ్యత్వాలు : పుల్ల మల్లయ్య




**చిట్యాల, ఆగస్టు10 (పీపుల్స్ డైరీ) :** టేకుమట్ల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ వాదులకు వివిధ కులాల చెందిన వారికి కుల మతాలకు అతీతంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యత్వాలు ఈనెల 12 న అనగా బుధవారం అందించడం జరుగుతుందని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో ఉన్న మిత్రులు సంఘ నాయకులు అందరూ అంబేద్కర్ యువజన సంఘం సభ్యత్వం తీసుకోవడానికి టేకుమట్ల మండల కేంద్రానికి బుధవారం రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు సభ్యత్వాలను అందించడం జరుగుతుందని తప్పనిసరి సంఘం సభ్యత్వం తీసుకోవాలి అని తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యత్వం ఉంటేనే గుర్తింపుతో పాటు అంబేద్కర్ సంఘం ఎన్నికలలో పాల్గొనుటకు అవకాశం ఉంటుందని తెలిపారు.

# రైతులు, కార్మికుల తిరుగుబాటుతో బీజేపీ ప్రభుత్వ పతనం తప్పదు

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి



**గోవిందరావుపేట, ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ) :** రైతు, కార్మికుల తిరగబాటు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి పతనం తప్పదని సిఐటియు ములుగుజిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి హెచ్చరించారు. ఐ టి యు రాష్ట్ర కమిటీ పి లుపుమేరకు సోమవారం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అను సరిస్తున్న కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిలభారత సంయుక్త సంఘాల జైల్ బరో పిలుపులో భాగంగా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో సందర్భంగా జాతీయ రహదారిపై సుమారు 30 నిమి షాల పాటు ఎక్కడి వాహనాలు అక్కడె నిలిచిపోవడంతో రాకపో కలు స్తంభించిపోయాయి, అనంతరం మల్లారెడ్డి రైతు, కార్మికుల ను ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఆరోపించారు . కార్మిక హక్కులను కాలరాస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పొడగించిందని ఆరోపించారు. కనీస వేతన చట్టాన్ని తుంగలో తొక్కడం జరిగిందని విమర్శించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. .దీని ద్వారా కార్మికులకి సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు, కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల్ల చిట్టిబాబు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ఆగిరెడ్డి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సమ్మక్క మండల నాయకులు ధనలక్ష్మి ,భాగ్య లక్ష్మి పి సరిత, అరుంధతి, పద్మావతి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి గరుగు ఐలయ్య, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కో టె కృష్ణారావు, కడారి నాగరాజు, పల్లపు రాజు, గుండు రామస్వామి, గుండు లెనిన్, కాప కోటేశ్వరరావు, కన్నోజు సదానందం, మోటం సాంబయ్య, జంపాల అనిల్, పురుషోత్తం రెడ్డి, మంచాల కవిత,క డా రి అశోక్,మంచోజు బ్రహ్మాచారి, సువర్ణ ,సులోచన, శ్రీనివాస్ రెడ్డి, కొమ్ము రాజు పాల్గొన్నారు.

# పెద్ది సేవలు చిరస్మరణీయం..

## నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు : కేటీఆర్



**నల్లబెల్లి, ఆగస్ట్ 10 (పీపుల్స్ డైరీ) :** ప్రజల కోసం, తెలంగాణ కోసం పెద్ది సుదర్శన్రెడ్డి చేసిన పోరాటం చిరస్కరణీయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన అంతిమయాత్రకు లక్ష మందికిపైగా ప్రజలు తరలివచ్చారని, సుమారు 12 గంటల పాటు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. ఇది పెద్ది సుదర్శన్రెడ్డికి ప్రజల్లో ఉన్న ఆదరణకు నిదర్శనమన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు నాయకత్వం వహించి విద్యార్థులను ముందుకు నడిపించారని కేటీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్ ఇచ్చిన ప్రతి ఉద్యమ పిలుపునకు ముందుండి పనిచేశారని, ఆకలి, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేశారని కొనియాడారు. అయన పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు గుర్తుండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

### మెడికల్ కాలేజీకి పెద్ది పేరు

బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే నర్సంపేట మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్రెడ్డి పేరు పెడతామని కేటీఆర్ ప్రకటించారు. ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన పెద్ది సుదర్శన్రెడ్డికి ఇదే తగిన గౌరవమని అన్నారు.

## ఆత్మీయ సోదరుడిని కోల్పోయాను : పల్లా



**నల్లబెల్లి, ఆగస్ట్ 10 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నాకు ఉద్యమ సహచరుడు మాత్రమే కాదు.. ఆత్మీయ సోదరుడు అని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. పెద్ది సంస్మరణ సభకు సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ డిప్యూటీ లీడర్ హరీశ్ రావుతో కలిసి పల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ సహచరుడిగా, ప్రజా నాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డితో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని పల్లా రాజేశ్వర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. నర్సంపేట ప్రజల కోసం పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన సేవలు, తెలంగాణ కోసం ఆయన సాగించిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోతుందని తెలిపారు.



## నన్ను డీసీఎంపై నుంచి కిందపడకుండా కాపాడింది పెద్ది సుదర్శన్ రెడ్డి : హరీశ్‌రావు

ఒక ఉద్యమకారుడు తెలంగాణలో ఆత్మహత్య చేసుకుంటే డీసీఎంపై ఆ అమరుడి అంతిమయాత్ర జరుగుతుంది. ఆ అంతిమ యాత్ర జరుగుతుంటే వరంగల్‌లోని అమరవీరులస్థూపం వద్ద పోలీసులకు, మనకు మధ్య బాగా ఘర్షణ అయింది. ఆ ఘర్షణలో నేను డీసీఎంపై నుంచి కిందపడ్డానన్నారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు. నల్లబెల్లిలో దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాప సభలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పాల్గొని నివాళులు అర్పించారు. సంతాప సభలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో పెద్ది సుదర్శన్ రెడ్డితో తనకున్న జ్ఞాపకాలు గుర్తు చేసుకొని కన్నీళ్లు పెట్టుకున్నారు. మొన్న పెద్ది సుదర్శన్ రెడ్డి ఆస్పత్రిలో పడితే నేను, కేటీఆర్ ఆగమేఘాల మీద పరుగెత్తుకుంటూ వచ్చాం. వచ్చే సరికి ఆస్పత్రి చూస్తే నాకొక పాత జ్ఞాపకం గుర్తొచ్చింది. ఒక ఉద్యమకారుడు తెలంగాణలో ఆత్మహత్య చేసుకుంటే డీసీఎంపై ఆ అమరుడి అంతిమయాత్ర జరుగుతుంది. ఆ అంతిమ యాత్ర జరుగుతుంటే వరంగల్‌లోని అమరవీరులస్థూపం వద్ద పోలీసులకు, మనకు మధ్య బాగా ఘర్షణ అయింది. ఆ ఘర్షణలో నేను డీసీఎంపై నుంచి కిందపడ్డానన్నారు. డీసీఎంపై నుంచి కిందపడ్డప్పుడు నన్ను పట్టుకున్నది పెద్ది సుదర్శన్ రెడ్డి. నేను భూమి మీద పడాలి. కానీ నేను ఆయన చేతుల పడి కిందపడ్డా ఆరోజు. వెంటనే సుదర్శన్ రెడ్డి నన్ను ఆస్పత్రికి తీసుకెళ్లిండు. ఆ రోజు ఏ ఆస్పత్రికైతే సుదర్శన్ రెడ్డి నన్ను తీసుకపోయిండో.. పాపం ఆ ఆస్పత్రిలో సుదర్శన్‌రెడ్డిని చివరి చూపు కూడా చూస్తానని కలలు కూడా కనలేదు. అప్పుడు నాకు దెబ్బతాకితే ఆగమేఘాల మీద సుదర్శన్ రెడ్డి నన్ను ఆ ఆస్పత్రికి తీసుకపోయిండు. పాపం సుదర్శన్ రెడ్డి చివరి దశలో ఆ ఆస్పత్రిలో ఉన్నడని కన్నీంటి పర్యంతమయ్యారు.



## ఉద్యమ స్ఫూర్తి పెద్ది సుదర్శన్ రెడ్డి

### మండల అధ్యక్షులు జన్నె యుగేందర్

**చిట్యాల, ఆగస్టు10 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఉద్యమ నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమానికి ఉద్యమ స్ఫూర్తి పెద్ది సుదర్శన్ రెడ్డి అని ఆయన ఒక దిక్సూచిగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని పల్లెపల్లెకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం రచడంలో పెద్ది సుదర్శన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అన్నారు. ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఉద్యమకారులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ ఉద్యమకారుల హక్కులు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని యుగేందర్ అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలను తెలంగాణ సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల గౌరవ అధ్యక్షులు సాద మల్లయ్య ప్రధాన కార్యదర్శి కన్నబోయిన అశోక్ జిల్లా నాయకులు కాత్రేవుల కుమార్ కోశాధికారి కంచర్ల కుమారస్వామి ఉపాధ్యక్షులు సంగ రాజేందర్ కార్యదర్శి దొడ్డె శంకర్ వేముల శ్రీనివాస్ ముఖ్య సలహాదారులు పిట్టల రాజమౌళి పెండ్లి యాదిరెడ్డి గొర్రె సతీష్ గోల్కొండ చక్రపాణి బోగం నర్సయ్య కార్యవర్గ సభ్యులు గురుకుంట్ల కిరణ్ ఉప్పుల కిరణ్ పర్లపల్లి రాములు ఉద్యమకారులు తెలంగాణ అభిమానులు పెద్దికి నివాళులు అర్పించారు.

## ఖమ్మంలో జైల్ భరో విజయవంతం



**ఖమ్మం, ఆగష్టు 10 (పీపుల్స్ డైరీ) :** మోడీ తీరు మారకుంటే పతనం తప్పదని అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు. కార్మిక హక్కులను హరించి వేస్తూ లేబర్ కోడ్లను అమల్లోకి తీసుకు వచ్చారని వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టి రైతును భూమి నుంచి తరిమేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఇందుకు ప్రతిఫలం అనుభవించక తప్పదని నేతలు తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు మేరకు ఖమ్మంలో సోమవారం జైల్భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేడ్కర్ సెంటర్ నుంచి ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. వందలాది మంది రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. పోలీసులు అఖిలపక్ష నేతలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వందల సంఖ్యలో ఆందోళనకారులు తమను కూడా అరెస్టు చేయాలంటూ పోలీస్ స్టేషన్లో చొచ్చుకుని వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ ఆందోళనకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్య, బానోత్ చంద్రావతి, సివై పుల్లయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు కొండపర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, మాదినేని రమేష్, బొంతు రాంబాబు, వి. కోటేశ్వరరావు, వై. ప్రకాష్, బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, కార్మిక సంఘాల నాయకులు శింగు నర్సింహారావు, తోట రామాంజనేయులు, తాటి వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, జి. రామయ్య, యర్రా శ్రీనివాస్, మెరుగు సత్యనారాయణ, అశోక్, నరాల నరేష్ నాయుడు, ఎండివై పాషా తదితరులు నేతృత్వం వహించారు.

## కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన



**చెన్నూరు, ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ) :** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చెన్నూరులో 'జైలు బరో' కార్యక్రమం నిర్వహించారు. రావి చెట్టు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి, అనంతరం బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బోడంకి చందు మాట్లాడుతూ. కేంద్రం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లు, రైతు వ్యతిరేక విధానాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, ఉపాధి హామీని పటిష్టం చేసి 200 రోజుల పని, రోజుకు రూ. 600 వేతనం కల్పించాలని కోరారు. అలాగే పంటలకు మద్దతు ధర, ఆశా కార్మికులకు కనీస వేతనం, అటవీ హక్కు చట్టం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాస్తారోకో



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ) :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల పిలుపు మేరకు సోమవారం ఇల్లందులో ప్రదర్శన, రాస్తారోకో నిర్వహించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా చేపట్టిన జైలుభరో కార్యక్రమంలో భాగంగా జగదాంబ సెంటర్ నుంచి బుగ్గవాగు వంతెన వరకు కార్మికులు, రైతులు ప్రదర్శన నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా సహాయక కార్యదర్శి ఎస్.ఏ. నబి, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర సహాయక కార్యదర్శి నాయిని రాజు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, ఏఐకేఎస్ మండల నాయకులు బొప్పిశెట్టి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ కాశబోయిన సారయ్య, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి నేతృత్వం వహించారు.

# ఉద్రిక్తతల నడుమ పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహావిష్కరణ





**నర్సంపేట/నల్లబెల్లి, ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ) :** ఉద్రిక్త వాతావరణం నడుమ దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక రాజకీయం తీవ్ర ఉత్కంఠకు దారితీసినప్పటికీ, నాయకులు మరియు కార్యకర్తలు పట్టుదలతో విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. అనంతరం వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నన్నపునేని నరేందర్ సంప్రదాయబద్ధంగా కొబ్బరికాయ కొట్టి విగ్రహ ప్రతిష్ఠాపనను ప్రారంభించారు. విగ్రహానికి పూలమాల వేసి దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన ప్రజాసేవలు ఎల్లప్పుడూ స్మరణీయమని నరేందర్ కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అని ఆయన గుర్తుచేసుకున్నారు. ఆయన స్మారకార్థం, అభిమానుల కోరిక మేరకే ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన నాయకులకు ఇచ్చే నిజమైన గౌరవం ఇది అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, విగ్రహ ఆవిష్కరణకు ముందు రోజు రాత్రి విగ్రహ ఆవిష్కరణ గద్దెను కూల్చివేయడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దెను ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే విపక్షాలు ఈ విధ్వంసానికి పాల్పడ్డాయని మండిపడ్డారు. ప్రజాదరణ పొందిన దివంగత నేతల విగ్రహాల నిర్మాణానికి అడ్డంకులు సృష్టించడం సరికాదని హితవు పలికారు. విగ్రహ ఆవిష్కరణను ఎలాగైనా అడ్డుకోవాలని కుట్రలు పన్నినప్పటికీ ప్రజాశక్తి ముందు అవి విఫలమయ్యాయన్నారు. కుట్రదారుల ప్రయత్నాలను తిప్పికొడుతూ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రాత్రికే రాత్రి గద్దెను పునర్నిర్మించారు. ఎంత మంది అడ్డుపడినా అనుకున్న సమయానికే విగ్రహాన్ని ఆవిష్కరించి తీరుతామని కార్యకర్తలు సవాలు విసిరారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా శ్రమించి తిరిగి గద్దెను నిర్మించి పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అడ్డంకులను దాటుకుని విగ్రహాన్ని పునరుద్ధరించి ఆవిష్కరించడం పార్టీ శ్రేణుల నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలో ఎలాంటి గొడవలు జరగకుండా పోలీస్ బలగాలను మోహరించారు. పోలీసుల సమక్షంలోనే ఉద్రిక్తతల మధ్య కార్యక్రమం ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తలు పెద్ది సుదర్శన్ రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేశారు. "పెద్ది సుదర్శన్ రెడ్డి అమర్ రహే" అనే నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. ప్రజల గుండెల్లో నిలిచిపోయిన నేతలకు ఇలాంటి కుట్రలతో దూరంగా ఉంచలేరని నాయకులు వ్యాఖ్యానించారు. ప్రజా సేవలో పెద్ది సుదర్శన్ రెడ్డి చూపిన బాటలోనే ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలకు ఆయన అందించిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ విగ్రహం రాబోయే తరాలకు ఆయన సేవలను గుర్తుచేసే స్ఫూర్తి కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల మద్దతు ఎప్పుడూ తమకే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే విగ్రహాల గద్దెలపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. ఇటువంటి దిగజారుడు రాజకీయాలకు ప్రజలే రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. కష్టసమయంలో తోడుగా నిలిచిన కార్యకర్తల క్రమశిక్షణను, పట్టుదలను నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. బిఆర్ఎస్ జెండాలు చేతబూని కార్యకర్తలు భారీ ప్రదర్శనగా విగ్రహ ప్రాంగణానికి చేరుకున్నారు. మహిళలు, యువకులు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. విగ్రహ పరిసర ప్రాంతాలను పూలతో అలంకరించి పండుగ వాతావరణాన్ని తలపించేలా చేశారు. నియోజకవర్గంలో ఈ విగ్రహ ఆవిష్కరణ ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది. సంఘటన స్థలంలో ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ, ఆవిష్కరణ విజయవంతం కావడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి కక్షపూరిత రాజకీయాలు సరైనవి కావని పలువురు అభిప్రాయపడ్డారు. నేతల విగ్రహాల ఆవిష్కరణను గౌరవించాలే తప్ప రాజకీయం చేయకూడదని కోరారు. ఈ విగ్రహం ఏర్పాటుతో ఆ ప్రాంతానికి ఒక కొత్త గుర్తింపు లభించిందని స్థానికులు తెలిపారు. భవిష్యత్తులో కూడా పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని నాయకులు ప్రమాణం చేశారు. కార్యక్రమం ముగిసే వరకు పోలీసులు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తెచ్చారు. కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలకు, అభిమానులకు ముఖ్య నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా బిఆర్ఎస్ శ్రేణుల సమక్షంలో కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది.

# విమలక్క 50 ఏళ్ల ప్రజా సంస్కృతిక ఉద్యమం



**50 గంటల పాటు ఆట.. పాట.. మాటల ప్రస్థానం**

**సెప్టెంబర్ 26న ఉదయం పది గంటల నుంచి ప్రజా కళా జాతర ప్రారంభం**

**విలేకరుల సమావేశంలో వెల్లడించిన విమలక్క**

**ఖమ్మం, ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ) :** అరుణోదయ విమలక్క 50 ఏళ్ల ప్రజా సంస్కృతిక ప్రస్థానాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 26న ఉదయం పదిగంటల నుంచి సెప్టెంబర్ 28 మధ్యాహ్నం 12: గంటల వరకు ఏకధాటిగా 50గంటల పాటు ఆట.. పాట.. మాటలతో ప్రజా కళా జాతర కార్యక్రమం హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క వెల్లడించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... విప్లవోద్యమాల నుండే విప్లవకారులు పుడతారు. ప్రజా ఉద్యమాల నుండి ప్రజా కళాకారులు ఉద్భవిస్తారు. తన జీవితకాలం విప్లవ ప్రజా సంస్కృతిక ఉద్యమాలలో 50 ఏళ్ల మైలురాయిని అధిగమించిన తన ప్రస్థానంలో 50 గంటల పాటు ఏకధాటిగా ఆట, పాట, మాటలతో ప్రజాకళ జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహుళ ప్రజా కళలు, జానపద కళారూపాలు, ప్రజా కళా జాతర, మనువాదంగా సంస్కృతి మూఢత్వమై, సామ్రాజ్యవాద సంస్కృతి సాగుతున్న దాడికి ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతి నిర్మాణంలో భాగమై సంస్థలను, శక్తులను, వ్యక్తులందరినీ సాదరంగా ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. విమలక్క ఒక వ్యక్తి కాదు అని, సామూహిక శక్తి అని 1974 ఆగస్టులో అరుణోదయ సంస్కృతిక సమైక్య ఉస్మానియాలో పురుడు పోసుకునేటప్పటికీ బాల గాయనిగా వెలుగులోకి వచ్చిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసునని అన్నారు. అనేక కష్ట నష్టాలను ఎదుర్కొని జైలు జీవితాన్ని అనుభవించి ప్రజా ఉద్యమాలే ఆయుధంగా ఎంచుకొని అరుణోదయ సంస్కృతిక విప్లవంలో పాటల ప్రస్థానం ఒక మరుపురాని ఘట్టం అన్నారు. తన జీవితం ప్రజలకు అంకితంగా భావిస్తూ తన స్వభావం కలిగిన కార్యకర్తలను కళాకారులను ప్రేమ పూర్వకంగా 50 గంటల పాటు సాగే ప్రజా కల జాతర నిర్వహణలో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విమలక్క పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మల్సూర్, ప్రధాన కార్యదర్శి పోతుల రమేష్, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, వర్గ సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, టిపి జెఎసి జిల్లా కన్వీనర్ విజయ్, అరుణోదయ సంస్కృతిక సమైక్య సహకార దర్శి రాకేష్, ఉపాధ్యక్షులు అనిత తదితరులున్నారు.



## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు..

**కరకగూడెం, ఆగష్టు 10 (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరకగూడెం మండల జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బ్యాంకు వద్ద నుంచి ఆదివాసులు, జేఏసీ నాయకులు, సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ఆదివాసీ సాంప్రదాయ దుస్తులు ధరించి, సంప్రదాయ నృత్యాలతో ర్యాలీగా బట్టుపల్లి (విరాపురం) ఀ రోడ్ వద్ద ఉన్న ఆదివాసీ ఉద్యమ నాయకుడు కొమరం భీమ్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆదివాసీ జెండాను ఆవిష్కరించి, కొమరం భీమ్ విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. "ఆదివాసుల ఐక్యత వర్ధిల్లాలి.. జై ఆదివాసి.. జై కొమరం భీం" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ ఆదివాసీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్ డా. చందా లింగయ్య దొర హాజరై మాట్లాడుతూ.. జల్, జంగిల్, జమీన్ కోసం పోరాడిన కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసులంతా ఐక్యతగా ఉండాలని, తమ హక్కులను తామే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సమాజం అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, జేఏసీ నాయకులు,ఉద్యోగ సంఘ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## పీపీఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆదూరి ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) ఆగస్ట్ 10 (పీపుల్స్ డైరీ) :** ప్రగతిశీల తల్లి తండ్రుల సంఘం (పి పి ఎల్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ఆదూరి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని పీపీఎల్ రాష్ట్ర రిసోర్స్ పర్సన్, ఖమ్మం జోన్ ఇన్‌చార్జి ఐనాల పరశురాములు తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్వహించిన ఖమ్మం జోన్ స్థాయి నిర్మాణ సన్నాహక సమావేశంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు సంబంధించిన సంఘం నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆదూరి ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదూరి ప్రసాద్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించిన పీపీఎల్ రాష్ట్ర ఫౌండర్ చైర్మన్ మచ్చ నర్సయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఈదుల రామాంజనేయులు, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ డాక్టర్ పి.సి. వీరస్వామి, రాష్ట్ర రిసోర్స్ పర్సన్, ఖమ్మం జోన్ ఇన్‌చార్జి ఐనాల పరశురాములు, ఖమ్మం జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమకారుల గుర్తింపును వేగవంతం చేయండి



**ఖమ్మం, ఆగష్టు 10 (పీపుల్స్ డైరీ) :** రెండు తరాల తెలంగాణ ఉద్యమాకారులను సుమారుగా లక్ష మందిని గుర్తించండి కాంగ్రెస్ మళ్ళీ గెలుస్తుందని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల గుర్తింపును వేగవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ పిడమర్తి రవి , డాక్టర్ కె.వి కృష్ణారావు అన్నారు. చిన్నారి హాస్పిటల్ డైరెక్టర్ ఆఫీస్‌లో రెండు తరాల తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం కరపత్రాన్ని జమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ కె.వి కృష్ణారావు, మిగతా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో అమరవీరుల కుటుంబాలు ఉద్యమంలో గాయపడిన వారు ఆగిపోయింది జైలుకుపోయిన వారు ఉద్యమం నడిపిన వారు సంఘాలు ఏర్పాటు చేసిన వాళ్ళు అందరిని కలిపి లక్ష మందిని గుర్తించాలని వారికి 250 చదరపు గజాల స్థలం మరియు పెన్షన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిడమర్తి రవి కోరారు. సెప్టెంబర్ 16న హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగే అపూర్వ సమ్మేళనానికి 1969 –2009 ఉద్యమకారులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు దేవి రెడ్డి విజయ్, మట్టి గురుమూర్తి, జిల్లా విజయ్, రాకేష్, భూక్య హరినాయక్ తదితరులున్నారు



# ఆహార భద్రతకు ఇథనాల్ ముప్పు

**లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఆందోళన**

**ఖమ్మం, ఆగష్టు 10 (పీపుల్స్ డైరీ) :** దేశంలో మారుతున్న ఇంధన అవసరాలు, కార్మికుల వేతనాల స్థితిగతులపై పార్లమెంటులో కీలక చర్చ సాగింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా సోమవారం లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వేర్వేరు అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇథనాల్ ఉత్పత్తి కోసం ఆహార పంటల వాడకం వల్ల భవిష్యత్తులో ఎదురుకానున్న (ఫుడ్ వాసేస్ ఫ్యూల్) ఆహార భద్రత ప్రమాద సంక్షోభంపై 377 నిబంధన కింద ఎంపీ రఘురాం రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

**ముమ్మాటికీ ఆహార భద్రతకు పెను ముప్పే..**

చెరకు, ధాన్యం, మొక్కజొన్న వంటి ఆహార పంటల నుంచి ఇథనాల్ ఉత్పత్తిని విపరీతంగా పెంచడం వల్ల భవిష్యత్తులో ఆహార భద్రతకు తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. ఆహార ధాన్యాలను ఇథనాల్‌కు మళ్లించడం ద్వారా ప్రజల వినియోగానికి లోటు ఏర్పడి, ఎగుమతులకు లభ్యత తగ్గి, ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆహార భద్రత ముప్పు సందిగ్ధత కారణంగా రైతులు తృణధాన్యాలు, నూనెగింజల సాగును తగ్గించి, ఇథనాల్ ముడిసరుకైన చెరుకు వైపు మళ్లే ధోరణి పెరుగుతోందని, ఇది పోషకాహార భద్రతను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. నీటి వినియోగం అత్యధికంగా ఉండే చెరుకు సాగు విస్తరణ వల్ల భూగర్భ జలాలు ఇప్పటికే క్షీణిస్తున్న ప్రాంతాల్లో పరిస్థితి మరింత దిగజారుతుందని హెచ్చరించారు.

**కార్మికుల వేతనాలు, జీవన ప్రమాణాల పరిస్థితేంటి..?**

దేశంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కార్మికుల సగటు వాస్తవ వేతనాలు, జీవన ప్రమాణాలపై ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖల సహాయ మంత్రి శోభా కరంద్లాజే లిఖితపూర్వక సమాధానమిచ్చారు. 20 రాష్ట్రాల్లో ఎంపిక చేసిన 600 గ్రామాల నుంచి జాతీయ నమూనా సర్వే సంస్థ (నస్సో) సేకరించిన సమాచారం ఆధారంగా జూన్ 2025 వరకు వ్యవసాయ, వ్యవసాయేతర వృత్తుల సగటు రోజువారీ వేతన రేట్లను అధ్యయనం చేసినట్లు తెలిపారు. ఇండస్ట్రియల్ వర్కర్ల కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ–ఐ డబల్యూ) పెరుగుదలకు అనుగుణంగా వీటిని ఎప్పటికప్పుడు సవరిస్తామని పేర్కొన్నారు.

# దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి

**ఎంపీ వద్దిరాజు జంతర్ మంతర్ వద్ద దళిత క్రైస్తవులతో కలిసి ధర్నా**



**ఖమ్మం, ఆగష్టు 10 (పీపుల్స్ డైరీ) :** దళిత క్రైస్తవులకు పార్లమెంటులో చట్టం చేయడం ద్వారా షెడ్యూల్డ్ క్యాస్ట్ (ఎస్సీ) కల్పించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏళ్లు కావస్తున్నా,ఈ అత్యాధునిక ఏఐ, రోబోల యుగంలో కూడా ఇంకా బూజు పట్టిన పాత చట్టాలను పట్టుకుని వేలాడడం తీవ్ర విచారకరమన్నారు.అణగారిన దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తిస్తూ పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించాలంటూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సోమవారం మహాధర్నా జరిగింది. అఖిల భారత దళిత క్రైస్తవ హక్కుల సమితి ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తమకు సంబంధించిన 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దుచేస్తూ ఎస్సీ హోదా కల్పించాలనే దళిత క్రైస్తవుల డిమాండ్ న్యాయమైనదని, ఇందుకు గాను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేశారన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న దళిత క్రైస్తవుల డిమాండ్‌కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా వీరికి అండగా ముందుకు రావాలని ఎంపీ రవిచంద్ర కోరారు. తన మద్దతుతో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వంపై, ప్రధాన మంత్రి నరేంద్రమోడీపై వత్తిడి పెంచి దళిత క్రైస్తవులకు న్యాయం చేయాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఉందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. అన్నదమ్ముల మాదిరిగా విడిపోయిన మనం దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా కోసం పార్లమెంటులో పోరాడుదామని చంద్రబాబును ఉద్దేశించి ఎంపీ వద్దిరాజు కోరారు. ఈ మహాధర్నాను ఉద్దేశించి బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, తెలంగాణ ఫుడ్స్ మాజీ ఛైర్మన్ మేడె రాజీవ్ సాగర్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, గడ్డం సాల్మన్ రాజు, సంగటి మనోహర్, చిన్న జోసెఫ్, రావులపాటి మోజెస్, మాణిక్యాల ఎలియ, డాక్టర్ ఇస్లామొద్దీన్ తదితర ప్రముఖులు ప్రసంగించారు. ఈ సందర్భంగా "జై భీమ్","వర్థిల్లాలి వర్థిల్లాలి దళిత క్రైస్తవుల ఐక్యత వర్థిల్లాలి","రద్దుపర్చాలి రద్దుపర్చాలి 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దుపర్చాలి","దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తూ పార్లమెంటులో చట్టం చేయాలి"అనే నినాదాలు మిన్నంటాయి.

# దేశ సంపదను ప్రైవేట్ శక్తులకు కట్టబెడితే సహించేది లేదు



**కరకగూడెం, ఆగష్టు 10,(పీపుల్స్ డైరీ) :** కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జైల్‌భరో కార్యక్రమం ఉధృతంగా సాగింది. క్విట్ ఇండియా స్ఫూర్తితో ఉద్యమిద్దాం.. హక్కులను రక్షించుకుందాం.. కార్మికుల కోసం దేశ సంపదను దోచిపెడుతున్న కార్పొరేట్లకు వ్యతిరేకంగా పోరాడుదాం'...అంటూ కార్యకర్తలు నినదించారు. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విబిజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి పద్దం గణేష్ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు మండల కన్వీనర్ కొమరం కాంతారావు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను యజమానుల దయాదాక్షిణ్యాలపై వదిలే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులు, కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బోండ్ల రమాదేవి, తాటి లక్ష్మి, కొమరం సావిత్రి, మాదాసు అఖిల్, కనితి రాము రైతు సంఘం నాయకులు పద్దం గణేష్, పోడియం మంగయ్య మడకం చందు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పదం బాబురావు కనితి రాజు మడివి ఉంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో ఛలో జైల్ భరో విజయవంతం



**ఏన్కూరు, ఆగష్టు 10 (పీపుల్స్ డైరీ) :** కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఛలో జైల్ భరో కార్యక్రమం ఏనుకూరులో విజయవంతమైంది. స్థానిక సిపిఎం కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి ప్రధాన సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. కనీస మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని తేవాలని, ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఆందోళన చేశారు. సంఘటన స్థలానికి ఎస్సై ఎన్ సంధ్య, పోలీసులు చేరుకొని ఆందోళన కారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దొంతిబోయిన నాగేశ్వరరావు, బానోత్ బాలాజీ, ఏర్పుల రాములు, ఇటుకాల లెనిన్ ,చిన్న జోగయ్య ,వెంకటేశ్వర్లు, వెంకటయ్య, గంగరాజు, లక్ష్మా ,సాయి, జానీ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకులు కళ్యాణపు వెంకటేశ్వరరావు మృతి



**ఏన్కూరు ఆగస్టు 10 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టి ఎల్ పేట గ్రామానికి చెందిన కళ్యాణపు వెంకటేశ్వరరావు అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందారు. ఆయనకు భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. కళ్యాణపు వెంకటేశ్వరరావు గతంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడిగా, టి ఎల్ పేట సొసైటీ చైర్మన్ గా పనిచేశారు. అంకితభావం చిత్తశుద్ధితో పార్టీ అభివృద్ధికి ఆయన కృషి చేశారు. ఆయన మృతి పట్ల టిడిపితో పాటు వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com